**విలేకరులు కావలెను**

**పెన్ సత్తా తెలుగు దినపత్రిక**

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily





సంపుటి : 3 | సంచిక : 266 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | సోమవారం 16 ఫిబ్రవరి 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool







# కమనీయం.. భ్రమరాంబ, మల్లికార్జున స్వామి కల్యాణం

**నందివాహనంపై స్వామి అమ్మవార్లు.. ప్రభోత్సవంలో జనసందడి**

పాతాళగంగలో పుణ్య స్నానమాచరించారు.. ప్రభోత్సవం చూసి తరించారు.. నంది వాహన సేవలో పాల్గొని పులకించిపోయారు.. పాగాలంకరణ వీక్షించి పరవశించిపోయారు.. దేవదేవుల కల్యాణ వేడుకను కనులారా తిలకించి మంత్రముగ్ధులయ్యారు. ఆదిదంపతుల బ్రహ్మోత్సవ కల్యాణం రాత్రి 12 గంటలకు మొదలైంది. వేదికపై ఉత్సవమూర్తులు కల్యాణశోభతో కొలువుదీరారు. అధికార యంత్రాంగం, భక్తజనులు బ్రహ్మోత్సవ కల్యాణ వేదిక ఎదుట ఆశీనులయ్యారు. ఉభయ దేవాలయాల ప్రధానార్చకులు, స్థానాచార్యులు, వేదపండితులు, పరిచారకులు అంతా కలిసి భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవ కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీశైల మల్లన్న తన ఇష్టసఖి భ్రామరీతో కలిసి బ్రహ్మోత్సవంలో నవదాంపత్యశోభతో భక్తజనులకు సాక్షాత్కరించారు.

### రమణీయం.. పాగాలంకరణ

కల్యాణానికి ముందు ఆదివారం రాత్రి 10 నుంచి 12 గంటల వరకు కొనసాగిన పాగాలంకరణ ఘట్టం భక్తజనులకు ఆధ్యాత్మికానుభూతిని కలిగించింది. పాగాలంకరణ క్రతువు ఓవైపు కొనసాగుతుండగానే గర్భాలయంలో మల్లికార్జునస్వామి మూలమూర్తికి అర్చకులు రాత్రి 10 నుంచి 1.30 గంటల వరకు లింగోద్భవకాల మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని శాస్త్రయుక్తంగా నిర్వహించారు.



## ప్రజాకర్షక పథకాలకు తెరదించాం

- వ్యవస్థీకృత అంతరాలు సరిచేస్తున్నాం
- తదుపరి ప్రస్థానానికి కేంద్ర బడ్జెట్ ఊతం
- వికసిత భారత్‌కు ఇది పునాది
- వాణిజ్య ఒప్పందాలతో ఎగుమతులకు ఊపు
- తెలుగు రాష్ట్రాలకూ ప్రయోజనం చేకూర్చాం
- నా ఆలోచనలన్నీ దీర్ఘకాలిక దృష్టితోనే..
- 'పీటీఐ' ప్రత్యేక ఇంటర్వ్యూలో ప్రధాని నరేంద్ర మోదీ



దిల్లీ: ఉత్పాదకతను పెంచేలా ఖర్చులు ఉండాలనేదే తమ సర్కారు నిర్ణయించుకున్న గీటు రాయి అని, అందుకే బడ్జెట్లో ప్రజాకర్షక పథకాల జోలికి వెళ్లలేదని ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు. ఉద్యోగావకాశాలకు, సుస్థిరాభివృద్ధికి ఊతమిచ్చేలా మౌలిక సదుపాయాలకు రికార్డుస్థాయిలో కేటాయింపులు చేశామని చెప్పారు. ఆదివారం పీటీఐ వార్తాసంస్థకు ఆయన ఈ మేరకు

- మిగతా 2లో

### ఇదో ప్రచార ఎత్తుగడ: కాంగ్రెస్

ప్రధాని ఇంటర్వ్యూను ఓ ప్రచార ఎత్తుగడగా కాంగ్రెస్ కొట్టిపడేసింది. ఎంతో జాగ్రత్తగా సమాధానాలను రూపొందించారని, అమెరికా ముందు మోకరిల్లారనే విమర్శల్ని కప్పిపుచ్చుకునేందుకు తాపత్రయపడ్డారని పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ విమర్శించారు.

## అందుకు ఓకే అయితే.. న్యూక్లియర్ డీల్‌కు రెడీ

అమెరికాతో చర్చలు కొనసాగుతున్న వేళ.. అణు ఒప్పందంపై రాజీకి వచ్చేందుకు ఇరాన్ సిద్ధమైంది. యూఎస్‌తో న్యూక్లియర్ డీల్ కుదుర్చుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించింది. అయితే, తమపై ఉన్న ఆంక్షలను ఎత్తివేయాలని షరతు పెట్టింది.

- మిగతా 2లో



## కార్యకర్తల కష్టాన్ని గుర్తించేవారే సంపూర్ణ నాయకులు



- జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పవన్ కల్యాణ్
- కార్యకర్తల బీమాకు రూ.2 కోట్ల విరాళం

క్షేత్రస్థాయిలో పనిచేసే కార్యకర్తల కష్టాన్ని గుర్తించేవారు.. పార్టీ ఉన్నతి కోసం ఉద్యమి, సాధక్, ప్రదాతలుగా మారి పనిచేసేవారే సంపూర్ణ నాయకులుగా ఎదుగుతారని జనసేన అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఆ పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆదివారం ఆయన మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన తొలి సభ్యత్వం తీసుకున్నారు. కార్యకర్తల బీమా కోసం రూ.2 కోట్ల చెక్కును పార్టీ రాజకీయ వ్యవహారాల

- మిగతా 2లో



## గ్రహాంతర జీవులు ఉన్నాయి.. కానీ: ఒబామా

అంతుచిక్కని రహస్యంగా మారిన గ్రహాంతరవాసులపై ఎన్నో ఊహాగానాలు వస్తుంటాయి. గ్రహాంతరవాసులు, గుర్తుతెలియని ఎగిరే వస్తువుల వంటి వాటితో అమెరికాలోని 'ఏరియా 51'కు బలమైన సంబంధాలున్నాయన్న ప్రచారమూ ఉంది. దీనిపై అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ఓ పాడ్‌కాస్ట్‌లో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏదో ఒక గ్రహంపై గ్రహాంతర వాసులు ఉండే విషయాన్ని తాను బలంగా

- మిగతా 2లో

## వాణిజ్య ఒప్పందం పేరుతో భారత రైతులకు ద్రోహం

### కేంద్రంపై రాహుల్ ధ్వజం

### ప్రధాని మోదీకి 5 ప్రశ్నలు

దిల్లీ: అమెరికాతో వాణిజ్య ఒప్పందం పేరుతో భారతీయ రైతులు మోసపో వడాన్ని కళ్లారా చూస్తున్నామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశ వ్యవసాయ సార్వభౌమత్వాన్ని రాజీ పడేలా చేస్తోందని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇది తాత్కాలిక అంశం కాదని,

- మిగతా 2లో



## ఏప్రిల్ 1 నుంచి కొత్త రైల్వే జోన్?

### 3 డివిజన్లకు పరిమితం కానున్న ద.మ.రైల్వే

### విశాఖపట్నం కేంద్రంగా ద.కోస్తా జోన్ కార్యకలాపాలు

దక్షిణమధ్య రైల్వే పునర్విభజన ప్రక్రియ చివరి దశకు చేరుకుంది. కొత్త రైల్వే జోన్‌కు అపాయింటెడ్ డేను కేంద్ర ప్రభుత్వం తొందరలోనే ప్రకటించనున్నట్టు తెలిసింది. ఏప్రిల్ 1 నుంచి నూతన రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభింపజేయాలని రైల్వేశాఖ భావిస్తున్నట్లు ద.మ.రైల్వే వర్గాలకు సంకేతాలు

- మిగతా 2లో



## నీ కోవా బన్ తినాలని ఉంది.. వలీకి అండగా లోకేష్



మేడారం జాతర వేదికగా మొదలైన "కోవా బన్" వివాదం ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో పెను సంచలనంగా మారింది. వ్యూస్ కోసం ఒక చిరు వ్యాపారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ప్రవర్తించిన యూట్యూబర్ల తీరుపై నెటిజన్లు భగ్గుమంటున్న వేళ ఏపీ మంత్రి నారా లోకేష్ ఈ ఘటనపై అత్యంత మానవీయంగా స్పందించారు. బాధిత వ్యాపారి వలీకి అండగా నిలుస్తూ లోకేష్ చేసిన ట్వీట్ ఇప్పుడు సోషల్

- మిగతా 2లో

# ప్రజాకర్షక పథకాలకు తెరదించాం

-మొదటిపేజీ తరువాయి

ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. విదేశాలతో కుదుర్చుకుంటున్న వాణిజ్య, రక్షణ ఒప్పందాలు, సంస్కరణలవల్ల ప్రజలకు ఒనగూరుతున్న ప్రయోజనాలు, ప్రపంచవ్యాప్త అస్థిర పరిస్థితుల్లోనూ భారత్ వెలుగుతున్న తీరు.. తదితర అంశాలపై మోదీ సవివరంగా రాతపూర్వక సమాధానాలు ఇచ్చారు. “స్వల్పకాలిక ప్రజాకర్షక పథకాలను మేం ఉద్దేశపూర్వకంగానే పక్కనపెట్టాం. మునుపటి ప్రభుత్వాల హయాంలో నెలకొన్న వ్యవస్థీకృత అంతరాలను సరిచేయడంపై దృష్టి సారించాం. సాహసోపేత సంస్కరణలు చేపట్టాం. అభివృద్ధి చెందిన భారత్‌కు పునాదులు వేశాం. ఆ ప్రస్థానంలో తదుపరి స్థాయికి చేరేందుకు కొత్త బడ్జెట్ దోహదపడుతుంది. మా ప్రాధాన్యాలు, పాలనకు చక్కని ప్రతిబింబంలా బడ్జెట్ నిలుస్తోంది. సంస్కరణల ఎక్స్‌ప్రెస్ పయనాన్ని ఇది వేగవంతం చేస్తుంది. మారిపోతున్న ప్రపంచంలో అవకాశాలను మన యువత అందిపుచ్చుకునేలా దీనిని రూపొందించాం. ‘ఇప్పుడు కాకుంటే, ఎప్పుడూ కాదు’ అనే బలవంతపు భావన నుంచి ఈ బడ్జెట్ రాలేదు. వికసిత దేశంగా ఎదగాలనే భారత్ ఆరాటానికి ప్రతీకగా ఇది రూపొందింది. ‘మేం సిద్ధం’ అనే భావన నుంచి ఇది వచ్చింది. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా దేశ రక్షణ రంగాన్ని ఆధునికీకరించాల్సి ఉండటంతో దానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాం” అని మోదీ వివరించారు.

**విదేశీ పెట్టుబడిదారుల్లో పెరిగిన విశ్వాసం**

“భారత్‌లో ఇప్పుడు రాజకీయ సుస్థిరత ఉంది. అందుకే విదేశీ పెట్టుబడిదారులకు భారత మార్కెట్‌పై విశ్వాసం పెరుగుతోంది. చాలా దేశాలు మనతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. భారత్‌లో తయారీ రంగం, సేవా రంగం, ఎంఎస్‌ఎంఈ పరిశ్రమలు బలంగా ఉన్నందువల్లే ఇతర దేశాలతో సాధికారతతో వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరిపే స్థాయికి చేరాం. 38 దేశాలతో ఇప్పటికే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకున్నాం. పెరుగుతున్న పెట్టుబడులు, డిజిటల్ మౌలిక సదుపాయాలు వంటివాటివల్ల వృద్ధి 7 శాతంగా ఉంటుందని ఆర్థిక సర్వే అంచనా వేసింది. ఇలాంటి వ్యయం వల్ల దీర్ఘకాలికంగా ఆర్థిక వృద్ధికి ఎంతో ఊతం లభిస్తుంది. అందుకే ఈసారి వీటికి రూ.12.2 లక్షల కోట్లు కేటాయించాం. రైళ్లు, రహదారులు, విద్యుత్తు వంటి రంగాలపై ఎక్కువ ఖర్చు చేయనున్నాం. తాత్కాలిక ప్రజాకర్షణల ద్వారా కాకుండా ప్రజల జీవన నాణ్యతను పెంచి దేశాభివృద్ధిని వేగవంతం చేయాలనే మా సంకల్పాలను ఇవి చాటుతున్నాయి. భవిష్య తరాలను మదిలో పెట్టుకుని విప్లవాత్మక మార్పుల్ని తీసుకువస్తున్నాం. వేలల్లో విమానాలకు ఆర్డర్లు ఇచ్చాం. విమానాశ్రయాల్ని రెట్టింపు చేశాం. సరకు రవాణా నడవాలు, ఓడరేవులు, తీరప్రాంతాల అనుసంధానానికి పెద్దపీట వేశాం.

**యూపీయే పాలనలో ఆర్థిక అవ్యవస్థ**

కేంద్రంలో యూపీయే అధికారంలో ఉన్నప్పుడు ఆర్థిక అవ్యవస్థ కొనసాగింది. అందువల్లనే ఏ చర్చల్లోనూ విశ్వాసంతో ముందడుగు వేయలేకపోయేది. ఏ చర్చలూ కొలిక్కి వచ్చేవి కావు. ఇప్పుడు అనేక దేశాలు, కూటములతో వరస ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాం. త్వరలోనే మరో మూడు ఖరారు కానున్నాయి. సున్నా టారిఫ్‌తోనే ఎగుమతులు చేయగలుగుతున్నాం. ఇవన్నీ ఈమధ్య కుదిరినవే కావచ్చు. పోటీపడే దేశీయ పరిశ్రమ, విశ్వాసంతో కూడిన అడుగులతో చేస్తున్న ప్రయత్నాలకు తుది ఫలితం ఇవి. ఒక దశాబ్దం క్రితం మనం ఎక్కడున్నామో గుర్తుచేసుకోవాలి.

రాబోయే దశాబ్దికి మూడు ప్రాధాన్యాలు

సంస్థాగత సంస్కరణల్ని మరింతగా ముందుకు తీసుకువెళ్లడం, నవకల్పనల్ని బలోపేతం చేయడం, సులభతర పాలన.. రాబోయే దశాబ్దానికి ఈ మూడూ నా ప్రాధాన్యాలు. మేం చేపట్టిన సంస్కరణలు సామాన్యులకు ఎంతో లబ్ధి కలిగిస్తున్నాయి.

పాలనను సరళతరం చేయడం వల్ల ప్రజలు, వ్యాపారవేత్తలు సునాయాసంగా, విశ్వాసంతో పనులు చేసుకోగలుగుతారు. దళారుల ప్రమేయాన్ని తగ్గించగలిగాం. సంస్కరణలు అనగానే అది ఆర్థిక వ్యవస్థకు, పరిశ్రమలకు సంబంధించినవిగా అనుకుంటారు. సామాజిక రంగంలో సంస్కరణలూ ముఖ్యమే. జీఎస్టీ సంస్కరణలు దీనికి ఉదాహరణ. యూపీఐ చెల్లింపులు మరో మేలైన సంస్కరణ. రక్షణ రంగంలో పదేళ్లలో తెచ్చిన సంస్కరణలు ‘ఆపరేషన్ సిందూర్’ సమయంలో ఫలితాలనిచ్చాయి. కొత్త బడ్జెట్లోనూ రూ.7.85 లక్షల కోట్లను ఈ రంగానికి కేటాయించాలని ప్రతిపాదించాం. మునుపటి కంటే 15% కేటాయింపులు పెంచిన ఏకైక శాఖ ఇదే” అని మోదీ చెప్పారు.

# నీ కోవా బన్ తినాలని ఉంది.. వలీకి అండగా లోకేష్

-మొదటిపేజీ తరువాయి

మీడియాలో వైరల్ అవుతోంది.కర్నూలుకు చెందిన చిరు వ్యాపారి షేక్ షావలి పట్ల జరిగిన అవమానంపై నారా లోకేష్ ఎమోషనల్ అయ్యారు. “ప్రియమైన సోదరుడు వలీ.. మీరు ఎదుర్కొన్న ఈ పరిస్థితి నన్ను ఎంతగానో కలచివేసింది. మన తెలుగు సమాజం ఎల్లప్పుడూ సామరస్యం, పరస్పర గౌరవం, సోదరభావానికి ప్రతీక. ఇలాంటి విభజన రాజకీయాలకు, మతపరమైన వేధింపులకు ఇక్కడ చోటు లేదు. నేను త్వరలోనే మిమ్మల్ని కలుస్తాను.. మీరు తయారు చేసే ఫేమస్ కోవా బన్ రుచి చూడాలని ఎదురుచూస్తున్నాను.“ అని నారా లోకేష్ ఎక్స్ వేదికగా చేసిన ట్వీట్ సంచలనమైంది. అందరినీ కదిలించేలా ఉంది.

అసలేం జరిగింది? వివాదం నేపథ్యమిదీ..

మేడారం జాతరలో కర్నూలు జిల్లాకు చెందిన వలీ, కేవలం 10 రూపాయలకే కోవా బన్ విక్రయిస్తూ తన జీవనోపాధి సాగిస్తున్నాడు. అయితే కొందరు యూట్యూబర్లు అతని స్టాల్ వద్దకు వెళ్లి నాణ్యతపై అనుమానాలు వ్యక్తం చేస్తూ మతం రంగు పులుముతూ ప్రశ్నలతో వేధించారు. ఇంగ్లీషులో మాట్లాడుతూ భయపెట్టడం, ఆధార్ కార్డు అడగడం, ఎక్స్‌పైరీ డేట్ గురించి నిలదీయడం వంటి చర్యలతో వలీని ఇబ్బంది పెట్టారు. తాను ఎంతో కష్టపడి స్వచ్ఛమైన కోవా బన్ తయారు చేస్తున్నానని, తక్కువ లాభానికే పేదలకు అమ్ముతున్నానని కన్నీటి పర్యంతమయ్యాడు. ఆ సమయంలో చుట్టుముట్టిన కొందరు వలీ బండిని, సరుకును కూడా ధ్వంసం చేయడంతో దాదాపు రూ. 1 లక్ష నష్టం వాటిల్లింది.

రాజకీయ పక్షాల సంఘీభావం

లోకేష్‌తో పాటు పలువురు టీడీపీ నేతలు కూడా వలీకి మద్దతు ప్రకటించారు. పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ “ఆకలికి కులం ఉండదు.. ఆత్మగౌరవానికి మతం ఉండదు“ అంటూ కష్టపడి పనిచేసే వ్యక్తిని వేధించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇక నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి కూడా వలీకి అండగా నిలుస్తూ, చిరు వ్యాపారుల పట్ల గౌరవం ఉండాలని పిలుపునిచ్చారు.

నెటిజన్ల పోరాటం.. మానవత్వానికి పట్టాభిషేకం

యూట్యూబర్లు వ్యూస్ కోసం ఒక సామాన్యుడి జీవితాన్ని రోడ్డున పడేయడంపై సోషల్ మీడియాలో యుద్ధం నడిచింది. “నిజాయితీగా బతికే వలీని వేధించడం తగదు“ అని వేలాది మంది పోస్టులు పెట్టారు. ఈ ప్రజా మద్దతు ఫలితంగానే ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించింది.

మేడారం కోవా బన్ ఘటన డిజిటల్ మీడియా బాధ్యతపై కొత్త చర్చను రేకెత్తించింది. ఒక చిన్న వ్యాపారికి అండగా రాష్ట్ర కేబినెట్ మంత్రి నిలవడం, సామాజిక ఐక్యతకు నిదర్శనమని విశ్లేషకులు భావిస్తున్నారు. త్వరలోనే వలీని కలిసి, అతను తయారు చేసే కోవా బన్‌ను లోకేష్ రుచి చూస్తారని సమాచారం.

# కార్యకర్తల కష్టాన్ని గుర్తించేవారే సంపూర్ణ నాయకులు

-మొదటిపేజీ తరువాయి

కమిటీ ఛైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్‌కు అందజేశారు. ఈ నెల 26 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఐదోవిడత క్రియాశీలక సభ్యత్వ నమోదు మొదలవుతుందని.. పిఠాపురం నియోజకవర్గంలో మాత్రం వారం ముందే ప్రారంభమవుతుందని పవన్ కల్యాణ్ తెలిపారు. ‘తెలంగాణలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో రెండు స్థానాల్లో జనసేన అభ్యర్థులు గెలిచారు. ఇది చిన్న గెలుపే అయినా మార్పునకు బలమైన సంకేతం. ఏపీకి చెందిన పార్టీ తెలంగాణలో పోటీ చేయడమేంటని కొందరు విమర్శించినా.. జనసైనికులే వారి మాటల్ని తిప్పికొట్టారు. బాధ్యతాయుతమైన యువతను నాయకత్వం దిశగా తీసుకెళ్లడమే మా లక్ష్యం. అందులోభాగంగానే మున్సిపల్ ఎన్నికల్లో దివ్యాంగురాలైన నీత, చెప్పులు కుట్టుకునే సత్యనగేశ్, అంధుడైన కల్యాణ్ వెంకటేశ్‌కు పోటీచేసే అవకాశం లభించింది’ అని వివరించారు.

ఉద్యమి.. సాధక్.. ప్రదాత: ‘క్రియాశీలక సభ్యుడు, వాలంటీర్ అనే పదాలు పెద్దగా నచ్చలేదు. దృఢచిత్తంతో, కార్యసాధనలో ఎదురయ్యే ఒడుదొడుకుల్ని తట్టుకుని పట్టు వదలకుండా ముందుకు కదిలేవారిని ఉద్యమి అంటారు. ఇకనుంచి సభ్యత్వం తీసుకునే వారిని ‘ఉద్యమి’ అనే గౌరవప్రదమైన పేరుతో పిలుద్దాం. క్షేత్రస్థాయిలో తన పరిధిలోని సమూహంలో ప్రేరణ కలిగించి.. పార్టీ సిద్ధాంతాలు, కార్యక్రమాల పట్ల ఆకర్షితుల్ని చేసి ఉద్యమిలుగా తయారుచేసే బాధ్యత తీసుకునే వారికి ‘సాధక్’ అనే పేరు నిర్ణయించాం’ అని పవన్ కల్యాణ్ చెప్పారు. ‘జనసేన అంటే అంతులేని అభిమానం, పార్టీ సిద్ధాంతాలపై విశ్వాసం, నాయకత్వంపై నమ్మకం ఉన్నా.. ఎంతోమంది తమకున్న పరిమితుల వల్ల రాజకీయాల్లోకి క్రియాశీలకంగా రాలేకపోవచ్చు. పదవి ఆశించకుండానే... పార్టీకి అండగా నిలుస్తూ, సభ్యులకు తోడ్పాటు అందిస్తారు. ఇలాంటివారికి ‘ప్రదాత’ అనే పేరుతో సముచిత గౌరవం, గుర్తింపు ఇస్తున్నాం’ అని వివరించారు. క్రియాశీలక సభ్యత్వాన్ని ఉద్యమి మెంబర్‌షిప్‌గా ప్రకటిస్తున్నామన్నారు.

13 లక్షలకు చేరిన సభ్యత్వం: ‘2020 సంవత్సరంలో క్రియాశీలక సభ్యత్వం ప్రారంభించినప్పుడు 90వేలు నమోదు చేశాం. ఎన్నికలకు ముందు ఆ సంఖ్య ఆరు లక్షలకు చేరింది. ఎన్నికల తర్వాత 12.98 లక్షల సభ్యత్వాలు నమోదు చేశాం. క్షేత్రస్థాయిలో కార్యకర్తలు పడుతున్న కష్టాన్ని గుర్తించేలా.. స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు అవకాశాలు ఇచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. కూటమిలో ప్రధాన భాగస్వామ్య పక్షంగా.. ప్రభుత్వ కార్యక్రమాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీశ్రేణులు కృషిచేయాలి’ అని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గత సభ్యత్వ నమోదులో అత్యధిక సభ్యత్వాలు చేర్చినవారితో పవన్ కల్యాణ్ కొద్దిసేపు మాట్లాడారు. పేరుపేరునా పలకరిస్తూ స్వయంగా అల్పాహారం వడ్డించారు. కార్యక్రమంలో శాసనమండలిలో ప్రభుత్వ విప్ పి.హరిప్రసాద్, జనసేన ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరు, పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ ఛైర్మన్ కల్యాణం శివ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 1 నుంచి కొత్త రైల్వే జోన్?

-మొదటిపేజీ తరువాయి

అందినట్లు సమాచారం. ఇది అమల్లోకి వస్తే ఆరు డివిజన్లతో సికింద్రాబాద్ కేంద్రంగా ఉన్న ద.మ.రైల్వే జోన్ సికింద్రాబాద్, హైదరాబాద్, నాందేడ్‌లకే పరిమితం అవుతుంది. మిగతా విజయవాడ, గుంటూరు, గుంతకల్లుతో పాటు తూర్పు కోస్తా జోన్‌లోని కొంతభాగంతో కలిపి కొత్తగా ఏర్పడే విశాఖపట్నం డివిజన్‌తో కలిపి దక్షిణ కోస్తా జోన్ ఏర్పాటవుతుంది.

**ఉన్న సమయం తక్కువే..**

కొత్త జోన్‌కు ఏప్రిల్ 1 అపాయింటెడ్ డే అంటే.. ఇంకా ఆరు వారాలే ఉంది. కొత్త జోన్ ప్రారంభానికి ఇంత తక్కువ సమయం సాంకేతికంగా సరిపోతుందా అన్న కోణంలోనూ రైల్వేబోర్డులో చర్చ జరిగినట్లు తెలిసింది. సాధ్యాసాధ్యాలపై కొద్దిరోజుల్లోనే స్పష్టత వస్తుందని.. నెలాఖరుకల్లా కొత్త జోన్ అపాయింటెడ్ డేపై నోటిఫికేషన్ రావచ్చంటూ ద.మ.రైల్వే ప్రధాన కార్యాలయం అధికారులు అంటున్నారు. డివిజన్ల వారీగా విభజన, సరిహద్దుల్లో మార్పులు చేర్పులు, ఆదాయ వ్యయాలు, రైళ్ల నిర్వహణ సహా పలు అంశాలతో సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) రైల్వేబోర్డుకు తొమ్మిది నెలల క్రితమే చేరింది. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో విశాఖపట్నం కేంద్రంగా కొత్తగా రైల్వే జోన్ ఏర్పాటు చేయనున్నట్లు అప్పటి ప్రభుత్వం హామీ ఇచ్చింది. నూతన జోన్‌కు కేంద్ర మంత్రివర్గం 2025 ఫిబ్రవరిలో ఆమోదం తెలిపింది. కొన్ని నెలల నుంచే కొత్త జోన్ జీఎం, విభాగాధిపతులను బోర్డు దశలవారీగా నియమిస్తోంది.

**మార్పులు చేర్పులు ఇవే..**

గుంతకల్లు డివిజన్‌లో ఉన్న రాయచూరు-వాడి 108 కి.మీ.ల సెక్షన్ సికింద్రాబాద్ రైల్వే డివిజన్‌కు పరిమితం కానుంది. విష్ణుపురం-పగిడిపల్లి, విష్ణుపురం-జాన్‌పహాడ్ 142 కి.మీ.ల మార్గాలు ప్రస్తుతం గుంటూరు డివిజన్‌లో ఉండగా.. అవి సికింద్రాబాద్‌కు బదిలీ అవుతాయి. 46 కి.మీ.ల మోటుమర్రి-కొండపల్లి మార్గం సికింద్రాబాద్ నుంచి విజయవాడ డివిజన్ పరిధిలోకి వెళతాయి.

# కమనీయం.. భ్రమరాంబ, మల్లికార్జున స్వామి కల్యాణం

-మొదటిపేజీ తరువాయి

పాగాలంకరణలో మెరిసిపోతున్న ఆలయం

**నందీశ్వరా.. నమోస్తుతే**

సుమధుర శోభిత పుష్పాలంకృతమైన నంది వాహనంపై ఆదిదంపతులు కొలువుదీరారు. అర్చకులు, వేదపండితులు శాస్త్రోక్తంగా పూజలు చేశారు. శివ నామస్మరణల మధ్య స్వామి, అమ్మవార్లు భక్తుల చెంతకు తరలొచ్చారు. ఉత్సవంలో కళాకారిణులు ప్రదర్శించిన కోలాటాలు, ఢమరుకనాదాలు అలరించాయి.

**ప్రభోత్సవం.. నేత్రశోభితం**

సాయంత్రం ప్రభోత్సవం నేత్రశోభితంగా సాగింది. స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకిలో తీసుకొచ్చి ప్రభపై వేంచేబు చేశారు. వేలాదిమంది భక్తజనుల శివనామస్మరణలు, మంగళవాయిద్యాలు, కళాకారుల సందడి నడుమ ప్రభోత్సవం శోభాయమానంగా జరిగింది.

# గ్రహాంతర జీవులు ఉన్నాయి.. కానీ: ఒబామా

-మొదటిపేజీ తరువాయి

నమ్ముతున్నానని అన్నారు. కానీ.. ఏలియన్స్‌ను ఏరియా 51 (ఝాతీమ్ఝ 51)లో అమెరికా నిర్బంధించిందనే ఊహాగానాల్లో నిజం లేదని స్పష్టం చేశారు. దీనిని నిరూపించడానికి ఎటువంటి ఆధారాలు కూడా లేవన్నారు. దశాబ్దం క్రితం యూఎస్ ఎయిర్ ఫోర్స్ రీపర్ డ్రోన్లు సేకరించిన రాడార్ రికార్డింగ్‌లలో మధ్యప్రాచ్యంలోని కొన్ని ప్రాంతాలపై అసాధారణ జీవుల (ఝాశ్రీఅవఅం) ఉనికి కనిపించిందని పలు నివేదికలు సూచిస్తుండడంపై ఒబామా స్పందించారు. గ్రహాంతర వాసుల ఉనికికి సంబంధించిన పలు రికార్డులు అమెరికా ప్రభుత్వం దగ్గర ఉన్నట్లు తాను అధికారంలో ఉన్న సమయంలో కూడా సమాచారం లేదన్నారు.

**ఏమిటీ ఏరియా 51?**

అమెరికాలోని నెవాడలో ఉన్న ‘ఏరియా 51’ అత్యంత రహస్య ప్రాంతం. ఇక్కడ అమెరికా సైన్యం, శాస్త్రవేత్తలు ఆయుధాలు సహా పలు రకాల టెక్నాలజీలను పరీక్షిస్తారు. సైనిక శిక్షణ కూడా ఇస్తారు. ఈ స్థావరాన్ని 1955లో ఏర్పాటు చేశారు. నెవాడ ఎడారిలో 200 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఇది ఉంది. ఇక్కడ గతంలో లాక్‌హీడ్ మార్టిన్ యూ-2 నిఘా విమానాలను పరీక్షించారు. ఆ తర్వాత నుంచి పలు రహస్య ఫైటర్ జెట్ల పనితీరును ఇక్కడ అంచనా వేశారు. ఒకప్పుడు ఇక్కడ ఉపగ్రహ చిత్రాలు తీయడంపై నిషేధం ఉండేది. కానీ, ఇప్పుడు దానిని తొలగించారు.

# అందుకు ఓకే అయితే.. న్యూక్లియర్ డీల్‌కు రెడీ

-మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు ఇరాన్ మంత్రి మాజిద్ తఖ్త్  ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. మాజిద్ మాట్లాడుతూ.. ఒప్పందం కుదుర్చుకోవడానికి బంతి అమెరికా కోర్టులోనే ఉందని వ్యాఖ్యానించారు. ‘ఆంక్షలను ఎత్తివేయడం గురించి మాట్లాడేందుకు వారు సిద్ధమైతే.. మా అణు కార్యక్రమాలకు సంబంధించిన అంశాలపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం’ అని అన్నారు. అయితే, అన్ని ఆంక్షలు ఎత్తివేయాలా? లేదా పాక్షిక ఉపశమనం కోరుకుంటున్నారా? అనే విషయాన్ని ఆయన స్పష్టం చేయలేదు. ప్రస్తుతం జరుగుతున్న చర్చల్లో ఇరాన్ ఒప్పందానికి రాకపోతే.. సైనిక చర్యలకు దిగుతామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ద హెచ్చరికలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో టెహ్రాన్ ప్రకటన కీలకంగా మారింది. అణు కార్యక్రమానికి సంబంధించి ఇరుదేశాల మధ్య ఒమన్ వేదికగా పరోక్ష చర్చలు జరిగిన సంగతి తెలిసిందే. ఇవి సానుకూలంగా జరిగాయని మాజిద్ పేర్కొన్నారు. త్వరలోనే రెండో రౌండ్ చర్చలు ప్రారంభం కానున్నట్లు తెలిపారు.

# వాణిజ్య ఒప్పందం పేరుతో భారత రైతులకు ద్రోహం

-మొదటిపేజీ తరువాయి

రైతుల భవిష్యత్తుకు సంబంధించిందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి ‘ఎక్స్’ వేదికగా రాహుల్ 5 ప్రశ్నలు సంధించారు. డీడీజీ (డ్రైడ్ డిస్టిల్లర్స్ (గ్రెయిన్స్) దిగుమతి చేసుకోవడం అంటే ఏమిటి? జన్యుమార్పిడి చేసిన (జీఎం) అమెరికన్ మొక్కజొన్న నుంచి తయారైన దాణాను భారతీయ పశువులకు తినిపించడమా? ఇది మన పాల ఉత్పత్తిని అమెరికా వ్యవసాయ పరిశ్రమపై ఆధారపడేలా చేయదా?

జన్యుమార్పిడి చేసిన సోయాబీన్ నూనె దిగుమతికి అనుమతిస్తే.. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్‌లతోపాటు దేశవ్యాప్తంగా ఉన్న సోయాబీన్ రైతులపై ప్రభావం పడదా?

మీరు చెబుతున్న ఆ ‘అదనపు ఉత్పత్తులు’ అంటే ఏమిటి? కాలక్రమేణా పప్పుధాన్యాలతోపాటు ఇతర అమెరికన్ పంటల దిగుమతులకు ద్వారాలు తెరవడమేనా?

వాణిజ్యేతర అడ్డంకులను తొలగించడం అంటే జన్యుమార్పిడి పంటలపై భారత్ తన వైఖరిని మార్చడమా? ధాన్యం సేకరణను తగ్గించడం, కనీస మద్దతు ధర లేదా బోనస్‌లను తగ్గించడం వల్ల భవిష్యత్తులో భారత్ ఒత్తిడిని ఎదుర్కోదా?

ఒకసారి ద్వారాలు తెరిచిన తర్వాత వీటిలో మరిన్ని పంటలను చేర్చకుండా ఎలా ఆపగలం? వీటికి ఏమైనా రక్షణ చర్యలు ఉన్నాయా? లేదా ఇలాగే ప్రతి ఒప్పందంలో మరిన్ని పంటలను ఈ జాబితాలో చేరుస్తారా? అని రాహుల్ గాంధీ ప్రశ్నించారు.

ఇది ఆషామాషీ విషయం కాదని, రైతుల భవిష్యత్తుకు సంబంధించిన అంశమని రాహుల్ పేర్కొన్నారు. భారత వ్యవసాయ రంగంపై మరో దేశం పట్టును సాధించేందుకు అనుమతి ఇస్తున్నామా? అని ఈ సందర్భంగా అనుమానం వ్యక్తంచేశారు.

# బలే శ్రీరామలింగేశ్వర స్వామి ని దర్శించుకున్న చింతమనేని దంపతులు






**దెందులూరు, పెన్ సత్తా, ఫిబ్రవరి 15:**మహా శివరాత్రి సందర్భంగా దక్షిణ కాశీగా పేరుగాంచిన బలివే గ్రామం లోని బలే శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చింతమనేని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బలివేకు విచ్చేస్తున్న భక్తులకు ఏర్పాటు చేసిన ఉచిత అల్పాహారం పంపిణీ చేయడంతో పాటు, చంటి పిల్లలతో వచ్చిన కుటుంబాలకు పిల్లలకు పాలు, భక్తులకు ఉచిత చెరుకు రసం కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ, దూర ప్రాంతాల నుండి బలివేకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు. భక్తులకు అల్పాహారం, మజ్జిగ, చెరుకు రసం పంపిణీ చేయడంతో పాటు, చిన్నారుల కోసం ప్రత్యేకంగా పాలు అందించామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమానికి విశేషంగా సహకరించిన కూటమి నాయకులు, అధికారులు, పోలీసు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.










# ఆధునిక డెర్మటాలజీ, కాస్మెటిక్ సెంటర్ ని ప్రారంభించిన పెమ్మసాని





**గుంటూరు, పెన్ సత్తా, ఫిబ్రవరి 15:** గుంటూరు లో ఆధునిక డెర్మటాలజీ, కాస్మెటిక్ సెంటర్ ను స్థానిక ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ తో కలిసి డా. పెమ్మసాని చంద్ర శేఖర్ ఆదివారం ప్రారంబించారు. అనంతరం పెమ్మసాని మాట్లాడుతూ గుంటూరులో హైదరాబాద్, చెన్నై వంటి మెట్రో నగరాల్లో ఉండే స్థాయి అడ్వాన్స్‌డ్ డెర్మటాలజీ, కాస్మెటిక్ సెంటర్ ప్రారంభించడం అభినందనీయం అన్నారు. ఈ సెంటర్ ను ఏర్పాటు చేసిన డాక్టర్ మన్నె సింధుర, డాక్టర్ ఉప్పుటూరి అంజిత్ కి మా అభినందనలు అన్నారు.

ఈరోజుల్లో ప్రజల్లో అవగాహన పెరిగి, క్వాలిటీ ఆఫ్ లైఫ్ కు ప్రాధాన్యం పెరిగిందని, అందుకే ఆధునిక డెర్మటాలజీ, కాస్మెటిక్ సేవల అవసరం కూడా పెరుగుతోందని పేర్కొన్నారు.

హెయిర్ ట్రాన్స్ ప్లాంటేషన్, అబ్నార్మల్ హెయిర్ గ్రోత్ చికిత్సలు, విటిలిగో సర్జరీలు, సన్ ఎక్స్పోజర్ వల్ల వచ్చే స్పాట్స్ వంటి సమస్యలకు ఆధునిక చికిత్సలు అందుబాటు లోకి రావడం ప్రజలకు ఎంతో ఉపయోగకరం. ఇలాంటి సేవలు వ్యక్తిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచే విధంగా ఉంటాయన్నారు. గుంటూరులో ఈ స్థాయి సదుపాయాలు రావడం ఈ ప్రాంత ప్రజలకు మంచి అవకాశం. గుంటూరులో ఇలాంటి ఆధునిక వైద్య సదుపాయాలు పెరగడం నగర అభివృద్ధికి దోహదం చేస్తుంది.

హార్ట్ ఎటాక్ వంటి అత్యవసర పరిస్థితుల్లో సరైన సీపీఆర్ విధానం ప్రాణాలను కాపాడుతుంది. దాన్ని ఆటోమేటెడ్ చేయడం ఎంతో ఉపయోగకర మైన టెక్నాలజీ అన్నారు.

ప్రపంచ వ్యాప్తంగా చాలా కొద్ది సంస్థలు మాత్రమే ఈ రంగంలో పనిచేస్తున్నాయి, ఈ స్టార్టప్ విజయవంతం కావాలి.

గుంటూరులో ఇలాంటి ఆధునిక వైద్య సేవలు, స్టార్టప్‌లు పెరగడం ప్రాంత యువతకు కొత్త అవకాశాలను తీసుకురానున్నాయి. ఈ కార్యక్రమంలో ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్, డిప్యూటీ మేయర్ షేక్ సజీల, కార్పొరేటర్ వేములపల్లి రాంప్రసాద్ ( బుజ్జి), హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఎం.పీ నిధులతో బస్ షెల్టర్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎం.పీ సి.ఎం రమేష్





**బుచ్చయ్యపేట, పెన్ సత్తా, ఫిబ్రవరి 15:**మండలం లోని చిన్నప్పనపాలెం గ్రామ పంచాయతీ పరిధి లోని పి. భీమవరం జంక్షన్ వద్ద 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఎంపీ నిధులతో దాదాపు రూ.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న బస్ షెల్టర్ నిర్మాణానికి రైల్వే స్టాండింగ్ చైర్మన్, పార్లమెంట్ సభ్యులు డా. సి.ఎం రమేష్ ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజా ప్రతినిధులు కూటమి నాయకులతో కలిసి కొబ్బరికాయ కొట్టి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ప్రాంత ప్రజలకు వర్షం, ఎండల సమయంలో రక్షణ కల్పించే విధంగా ఈ బస్ షెల్టర్ ఉపయోగపడుతుందని ఎంపీ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి తమ వంతు కృషి ఎల్లప్పుడూ కొనసాగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ ఈర్లే శ్రీరామ్ మూర్తి మాట్లాడుతూ స్థానిక ప్రజలు కోరిన వెంటనే ఎంపీ నిధులు సమకూర్చి బస్ షెల్టర్ నిర్మాణానికి సహకరించిన ఎంపీ సిఎం రమేష్ కి చుట్టు పక్కల గ్రామాల ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పలివెల ఉమాకొప్పులింగేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే బండారు.

స్వామివారి రథోత్సవాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.





**కొత్తపేట, పెన్ సత్తా, ఫిబ్రవరి 15:**
మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రముఖశైవక్షేత్రం పలివెల ఉమాకొప్పు లింగేశ్వరస్వామి ఆలయాన్ని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో అధికారులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. స్వామి, అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే రథోత్సవాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు, గర్భిణిలు, వృద్ధులకు సేవలు అందించిన సేవాదళ్ పోలీసులు




**విజయనగరం, పెన్ సత్తా, ఫిబ్రవరి 15:**మహాశివరాత్రి పండగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అన్ని శివాలయాలలో ఫిబ్రవరి 15 న తెల్లవారు జామునుండే భక్తులు దర్శనాలకు వస్తున్నారు. జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఆదేశాల మేరకు దర్శనాలకు వచ్చిన భక్తులకు సేవాదళ్ పోలీసులు విశేష మైన సేవలందిస్తూ, ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు. మహా శివుడిని దర్శించేందుకు విచ్చేసిన వృద్ధులు, గర్భిణిలు, దివ్యాంగులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అవసర మైన సహాయ, సహకారాలను విజయనగరం జిల్లా పోలీసులు సేవాదళ్ పేరుతో సేవలందిస్తున్నారు. నడవలేని దివ్యాంగులను వీల్ చైర్లో, తమ భుజాల పై దర్శనంకు తీసుకొని వెళ్ళి, దర్శనం అయ్యే విధంగా చర్యలు చేపట్టడంతో దివ్యాంగులు, వృద్ధులు, గర్భిణిల నుండి ప్రశంసలు లభించాయి. సేవాదళ్ పోలీసులు సేవలందించేందుకు వీల్ చైర్స్ను కూడా అందుబాటులో ఉంచారు. జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఆదేశాలతో జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా సేవాదళ్ పోలీసులు అందిస్తున్న సేవల పట్ల భక్తులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# నేడు పి జి ఆర్ ఎస్, రెవెన్యూ క్లినిక్ రద్దు.




**అనకాపల్లి, పెన్ సత్తా, ఫిబ్రవరి 15:** మహా శివరాత్రి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 16 తేదీ సోమవారం సెలవు దినముగా ప్రకటించిన సందర్భంగా నేడు సోమవారం కలెక్టరేట్ తో పాటు జిల్లాలో అన్ని డివిజన్, మండల స్థాయిలలో జరుగు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక(పి జి ఆర్ ఎస్), రెవెన్యూ క్లినిక్ లు నిర్వహించ బడదని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా గాజువాక ఎమ్మెల్యే పల్లా



**పెదగంట్యాడ, పెన్ సత్తా, ఫిబ్రవరి 15:**అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా గాజువాకను తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 65 వ వార్డులో సుమారు రూ.3.21 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడుతో కలిసి శంకుస్థాపన చేసారు. భానోజీ కోలనీ ప్రాధమిక పాఠశాల నూతన భవనం, అశోక్ నగర్ లో రక్షణ గోడ, సంజీవ్ కోలనీ సామాజిక భవనం, అంగన్వాడీ కేంద్రం చుట్టూ ప్రహరీ నిర్మాణాలను ఈ నిధుల ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో పనులు అన్నీ శిలాఫలకాలకే పరిమితం అయ్యాయని తెలిపారు. కూటమి అధికారం లోకి వచ్చిన తర్వాత గ్రేటర్ విశాఖ నగర రూపురేఖలు మారాయని అన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని అన్ని వర్గాల ప్రజలు స్వాగతిస్తున్నారని చెప్పారు. వైసీపీని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. రాష్ట్రంలో ప్రవాహంలా సాగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేని వైకాపా నేతలు కూటమి పాలన పై విమర్శలు చేస్తున్నారని మండి పడ్డారు. ఇటీవల అసెంబ్లీలో అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ ను ప్రవేశ పెట్టారని కొనియాడారు. మోదీ ఆశీస్సులతో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లు రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, వార్డు తెదేపా అధ్యక్షుడు రట్టి వాసు, ఇంచార్జి బైపిల్లి గాంధీ, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## మండల స్థాయి కబడ్డీ పోటీల విజేతలకు పదివేలు ప్రోత్సాహం అందజేసిన ఎంపీ




**కశింకోట, పెన్ సత్తా, ఫిబ్రవరి 15:** ద్వారపురెడ్డి నూకరాజు చారిటబుల్ ట్రస్ట్ కశింకోట ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థి, విద్యార్థినుల కోసం నిర్వహించిన మండల స్థాయి కబడ్డీ పోటీల కార్యక్రమంలో రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, పార్లమెంటు సభ్యులు సి.ఎం రమేష్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ క్రీడా కార్యక్రమాన్ని బీజేపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ద్వారపూడి రెడ్డి పరమేశ్వర రావు పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ ప్రతి విద్యార్థితో ఆత్మీయంగా ముచ్చటించి వారి పేర్లు అడిగి తెలుసుకుని అభినందనలు తెలిపారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమ శిక్షణ, జట్టు భావన పెంపొందుతాయని పేర్కొన్నారు. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో విజేతగా నిలిచిన జట్టుకు రూ.10,000 నగదు బహుమతిని విజయ ప్రోత్సాహకంగా ప్రకటించారు. పోటీల అనంతరం విద్యార్థులను ఉత్తేజపరుస్తూ వారితో ఫోటోలు దిగారు. ఈ క్రీడా పోటిల్లో స్థానిక నాయకులు, క్రీడా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి ఆరాధన కార్యక్రమం



**అనకాపల్లి, పెన్ సత్తా, ఫిబ్రవరి 15:**పట్టణం లోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి 32 వ ఆరాధన కార్యక్రమం మహా శివరాత్రి మహోత్సవంలో భాగంగా నిర్వహించారు. ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా వీర బ్రహ్మేంద్ర స్వామి రథోత్సవం ఆలయం వద్ద నుండి బయలుదేరి పట్టణ పురవీధుల గుండా ఊరేగింపుగా కామాక్షమ్మ ఆలయానికి చేరుకుంటుంది. అనంతరం ఆలయం వద్ద పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి, గోవిందమాంబ కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పెంటర్ సంఘం శాశ్వత గౌరవ అధ్యక్షులు కోసూరి మన్మధరావు, సంఘం అధ్యక్షులు కోరుకొండ వెంకటరావు, ప్రధాన కార్యదర్శి సింహాద్రి కోటేశ్వరరావు, కోశాధికారి తుంపాల సతీష్, కొమ్మోజి రాజు, పట్టణ కామాక్షి కార్పెంటర్స్ సభ్యులు, పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు సభ్యులు పాల్గొన్నారు.

# శివపార్వతుల విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎం.పీ






**అనకాపల్లి, పెన్ సత్తా, ఫిబ్రవరి 15:** జిల్లా లోని బుచ్చయ్యపేట మండలం, పి.భీమవరం సమీపం లోని భీమలింగేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నిర్వహించిన శివపార్వతుల విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం. రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామానికి విచ్చేసిన ఎంపీ కి మహిళలు పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం భీమ కుండ (భీమ శంకర పుష్కరిణి) వద్ద శివపార్వతుల విగ్రహాన్ని ఆవిష్కరించారు. తదనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎంపీ మాట్లాడుతూ ఇంత ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించిన టిడిపి నాయకులు దాసు ని అభినందించారు. గ్రామస్తుల అభ్యర్థన మేరకు విశ్రాంతి భవనం అవసరమని కోరగా దాని పై సానుకూలంగా స్పందించి సాధ్యాసాధ్యాలను పరిశీలించి మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విగ్రహ ప్రతిష్ఠకు సహకరించిన దాతలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా టిడిపి అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, మల్లు నాయుడు, గేదల సత్యనారాయణ, డీసీఎంఎస్ చైర్మన్ కోట్ను బాలాజీ, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ ఈర్ల శ్రీరామ్ మూర్తి, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ఘనంగా లక్షణమ్మ తల్లి తీర్ధ మహోత్సవం





**అనకాపల్లి, పెన్ సత్తా, ఫిబ్రవరి 15:**అనకాపల్లి మండలం, వెంకుపాలెం గ్రామంలో వెలిసియున్న బాల పేరంటాలు లక్షణమ్మ తల్లి 49 వ తీర్ధ మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. తీర్ధ మహోత్సవం సందర్భంగా పేరంటాలు లక్ష్మిణమ్మ తల్లి కి ప్రత్యేకంగా అలంకరణ చేశారు. పేరంటాలు తాత అనకాపల్లి గవరపాలెం నుండి పసుపు కుంకాలు తీసుకువచ్చిన సందర్భంగా గ్రామస్తులు వెంకుపాలెం బ్రిడ్జి వద్దకు వెళ్లి వారికి స్వాగతం పలికి, ఊరేగింపుగా గుడి వద్దకు చేరుకొని, పేరంటాల తల్లికి పసుపు కుంకాలు సమర్పించారు. భక్తులు అమ్మవారిని దర్శించి తీర్ధ ప్రసాదములు స్వీకరించారు. అనంతరం భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకుపాలెం గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పశువుల అక్రమ రవాణా మాఫియా పై విచారణ జరపాలి.

**నక్కపల్లి, పెన్ సత్తా, ఫిబ్రవరి 15:** పశువులను అక్రమ రవాణా చేస్తున్న మాఫియా పై విచారణ జరిపించాలని వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం వైసిపి నాయకులు, దేవవరం, నామవరం గ్రామాలకు చెందిన పశువుల వ్యాపారులు, కూలీల సమక్షంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి విశాఖ జిల్లా నుండి వందలాది పశువులను ఇతర రాష్ట్రాలకు అక్రమంగా తరలిస్తున్న మాఫియా వెనుక ఉన్న పెద్దలు ఎవరైనా అరెస్ట్ చేయాల్సిందేనని డిమాండ్ చేశారు.కొత్త వలస నుంచి కేరళలో కళేబరాలకు తరలి. పోతున్న పశువులు రవాణా కి అడ్డుకట్ట వేయాలన్నారు. జీవనోపాధి కొరకు కూలీపనుల్లో చేరిన వారిని మోసం చేసి వారి ఆధార్ కార్డులతో వ్యాపారం చేస్తూ పాడి రైతుల నుంచి అక్రమ వసూళ్ళకి పాల్పడుతున్న శేఖర్ పైనా, అతని అనుచరులు పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు.అనకాప్లల్లి జిల్లాలో సంతల్లో పశువుల వ్యాపారం చేస్తున్న పాడి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న విజయనగరం జిల్లా శేఖర్ పై కఠినం చర్యలు తీసుకోవాలని కోరారు. ఉత్తరాంధ్ర నుంచి జరుగుతున్న పశువుల అక్రమ రవాణా పై బిజెపి, జనసేన పార్టీలు ఎందుకు స్పందించడం లేదని ఆయన అన్నారు.ఈ అక్రమాలపై హోమ్ మంత్రి స్పందించి దీని వెనుక ఉన్న వారందరిపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలని తెలిపారు. దీనిపై ప్రభుత్వం తక్షణమే స్పందించక పోతే పశువులు రవాణా చేసే వాహనాలను అడ్డుకుని ఆందోళన చేపడతామని హెచ్చరించారు .



హిందువులు పవిత్రం గా పూజించే గోమాతలని కబేరాలకు తరలించడం అన్యాయం అని అన్నారు.
గత కొన్నేళ్లగా శేఖర్ ముఠా ఆరాచకాలు పెరిగి పోతున్నాయని పోలీసులు, ప్రభుత్వం లో ఉన్న పెద్ద పెద్ద నాయకులు అండతో నే శేఖర్ ఇటువంటి దారుణాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు.నక్కపల్లి మండలం దేవవరం, నామవరం గ్రామాల్లో కూలీల ఆధార్ కార్డులు తో అక్రమంగా వ్యాపారం చేస్తున్న శేఖర్, వారి అనుచరులపై చీటింగ్ కేసులు పెట్టి సంతల్లో పశువులు వ్యాపారం చేసుకుంటున్న రైతులకు, కూలీలకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొర్ల గోవిందు, దండు బలరామరాజు, రాంప్రసాద్ నాగేశ్వరరావు పలువురు రైతులు ఉన్నారు.

# కన్నులపండువగా మహా శివరాత్రి వేడుకలు.







ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఏపీ ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు.

**గన్నవరం, పెన్ సత్తా, ఫిబ్రవరి 15 :** కృష్ణాజిల్లా లో ప్రసిద్ధిగాంచిన యనమలకుదురు గ్రామం లోని రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి ని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు, అర్చకులు ఎమ్మెల్యే కు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం శివరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ప్రభలను ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా భక్తులకు శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. మహాశివరాత్రి పండుగ వేళ భోళాశంకరుడు అశీస్సులు తెలుగు ప్రజలందరి పై ఉండి సుఖసంతోషాలు జీవించాలన్నారు. ముక్కంటి దయతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ్ కావాలని యార్లగడ్డ ఆకాంక్షించారు.

## కోటప్పకొండలో స్వామి కి పట్టు వస్త్రాలు సమర్పించిన గొట్టిపాటి



**కోటప్పకొండ, పెన్ సత్తా, పిబ్రవరి 15:**కోటప్పకొండలో స్వామి కి పట్టు వస్త్రాలు సమర్పించిన రాష్ట్ర విద్యుత్ శాఖ, జిల్లా ఇన్ చార్జ్ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, రాష్ట్ర హోం మంత్రి అనిత, చీఫ్ విప్ జివిఎస్ ఆంజినేయులు, ఎమ్మెల్యే అరవింద్ బాబు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యుత్ శాఖ, జిల్లా ఇన్ చార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ

పోలవరం పూర్తి కావాలని స్వామి వారిని కోరుకున్నాం అని, రాష్ట్రం ప్రశాంతంగా ఉండాలని వేడుకున్నాం అన్నారు. అందరికి మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్ర హోం మంత్రి అనిత

రాష్ట్ర వ్యాప్తంగా మహా శివరాత్రి భక్తి శ్రద్దలతో ప్రశాంతంగా జరుగుతుందన్నారు. వచ్చిన భక్తులు ఎటువంటి ఇబ్బంది లేకుండా దర్శనం చేసుకుంటున్నారు అని, క్యూ లైన్లలో అన్ని ఏర్పాట్లు చేశాం అన్నారు.

చీఫ్ విప్ ఆంజినేయులు ఆన్ లైన్ టికెట్స్ కొని దర్శనం చేసుకున్నాను. టైం స్లాట్ ప్రకారం దర్శనాలు జరుగుతున్నాయి. ప్రవేటు వాహనాలు పైకి రాకుండా పోలీసులు కట్టుదిట్ట మైన చర్యలు తీసుకున్నారన్నారు.

ఎమ్మెల్యే అరవింద్ బాబు ఇప్పటికే నలభై నుండి ఎనభై వేల మంది దర్శనం చేసుకున్నారని, క్యూ లైన్లలో భక్తులకు త్రాగునీరు, మజ్జిగ అందిస్తున్నాం అని తెలిపారు.

# టి.బి. రోగులకు పోషణ కిట్ల పంపిణీ చేసిన మంత్రి సత్య కుమార్ యాదవ్.





**ధర్మవరం, పెన్ సత్తా, పిబ్రవరి 15:** క్షయ వ్యాధితో బాధపడుతున్న రోగులకు పోషకాహార కిట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్. ఆరోగ్యవంత మైన సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం మంత్రి సత్య కుమార్ యాదవ్. నియోజకవర్గం లోని తాడిమర్రి మండలంలో క్షయ వ్యాధితో బాధపడుతున్న రోగులకు పోషకాహార కిట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్. ప్రధానమంత్రి ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా అమలు అవుతున్న టి.బి. ముక్త్ భారత్ అభియాన్ పోషణ యోజన పథకం కింద ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సుంగు, ఏజి&పి ప్రథం కంపెనీ సహకారంతో క్షయవ్యాధి రోగులకు శనగలు, కంది బేడలు, పెసర బేడలు, చెనగ విత్తనాలు వంటి పోషకాహార పదార్థాలతో కూడిన ప్రత్యేక పోషణ కిట్లను అందజేశామని తెలిపారు. నియోజకవర్గం మొత్తంలో 190 మంది టి.బి. రోగులకు ఈ పోషకాహార కిట్లు పంపిణీ చేయగా, తాడిమర్రి మండలంలో 21 మంది లబ్ధిదారులు ఈ సహాయాన్ని పొందినట్లు వివరించారు. క్షయ వ్యాధి నిర్మూలనలో పోషకాహారం అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వం కేవలం వైద్య చికిత్స తోనే కాకుండా రోగులు త్వరగా కోలుకునేందుకు అవసర మైన పోషక మద్దతును కూడా అందిస్తోందని చెప్పారు. ప్రజలు భయపడకుండా టి.బి. పరీక్షలు చేయించుకుని, ప్రభుత్వం అందిస్తున్న పథకాల ప్రయోజనాలను వినియోగించుకోవాలని పిలుపు నిచ్చారు. దేశ వ్యాప్తంగా క్షయ వ్యాధి నిర్మూలన లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం విస్తృత చర్యలు చేపడుతుండగా, పోషణ మద్దతు, స్క్రీనింగ్ క్యాంపులు, అవగాహన కార్యక్రమాలు వంటి చర్యలు కూడా అమలు అవుతున్నాయి. టి.బి. ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం కింద రోగులకు ఉచిత చికిత్సతో పాటు పోషణ భత్యం వంటి మద్దతు కూడా అందించబడుతోంది. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా మా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. క్షయవ్యాధి నిర్మూలనలో ప్రభుత్వం, ప్రజలు కలిసి ముందుకు సాగితేనే సంపూర్ణ విజయం సాధ్యమని ఆయన అన్నారు.

## నక్కపల్లి లో ఘనంగా వినాయక స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు



**నక్కపల్లి, పెన్ సత్తా, ఫిబ్రవరి 15:** మండల కేంద్రం నక్కపల్లి గాంధీనగర్ సమీపంలో ఉన్న వినాయక స్వామి ఆలయ 15వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా ఆదివారం స్వామివారి ఉత్స మూర్తిని పల్లకిలో వేంచేంపజేసి నక్కపల్లి పురవీధుల్లో ఊరేగించారు. స్వామివారి పల్లకిని మోసేందుకు మహిళలు పోటీపడ్డారు. సోమవారం ఉదయం సామూహిక అభిషేకాలు, మండపారాధన, గణపతి హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించి మధ్యాహ్నం 11 గంటల నుండి భారీ అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## శివయ్య దర్శనానికి పోటెత్తిన భక్తులు

శివనామస్మరణతో మారు మ్రోగిన శివాలయాలు





**నక్కపల్లి, పెన్ సత్తా, ఫిబ్రవరి 15:** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆదివారం పరమశివుడి దర్శనానికి భక్తుల పోటెత్తారు. మండలంలో పలు గ్రామాల్లో ఉన్న శివాలయాలు శివనామస్మరణతో మారుమ్రోగాయి. ఉపమాక లక్ష్మణేశ్వర స్వామి ,చినదొడ్డిగల్లు పంచాయితన శ్రీ రామలింగేశ్వర స్వామి, అమలాపురం శివారు పాటిమీద స్వయంభూ శ్రీ రామలింగేశ్వర స్వామి తదితర ఆలయాలకు భక్తులు భారీగా తరలివచ్చి పరమేశ్వరుని దర్శించుకున్నారు. మహాశివరాత్రి సందర్భంగా శివాలయాలను సర్వాంగ సుందరంగా అలంకరించారు. భక్తులు స్వామివారికి అర్చనలు, అభిషేకాలు నిర్వహించి తీర్థ ప్రసాదల స్వీకరించారు. పాటిమీద శివాలయంలో శివపార్వతుల కళ్యాణాన్ని పండితులు అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ మణి రాజు , పేర్రాజు, గొర్ల గోవిందు, రోకళ్ళ శ్రీను హాజరై కళ్యాణాన్ని తిలకించారు. ఈ ఆలయంవద్ద ఏర్పాటు చేసిన కోలాటం పలువురిని ఆకట్టుకుంది. ఈ ఆలయం వద్ద భారీ ఎత్తున అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ఉపమాక భువనేశ్వరి దేవి సమేత శ్రీ లక్ష్మణేశ్వరస్వామి ఆలయంలో పలువురు రాజకీయ ప్రముఖులు స్వామివారి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. చినదొడ్డిగల్లు పంచాయతన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం రాత్రి లింగోద్భవ సమయంలో శివపార్వతుల కళ్యాణం జరిపిస్తున్నట్టు ఆలయ నిర్వహకులు శ్రీపాద సత్యదేవ శర్మ తెలిపారు. భక్తులు శివాలయాల్లోనే జాగరణ చేస్తే మరింత పుణ్యఫలం దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. మహాశివరాత్రి ని పురస్కరించుకుని పలు శివాలయాల్లో జాగరణ పురస్కరించుకొని భజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

## పాతళ భోగేశ్వర స్వామిని దర్శించుకున్న పార్థ సారథి






**ఏలూరు, పెన్ సత్తా, పిబ్రవరి 15:** జిల్లా లోని, కైకలూరు నియోజకవర్గం, కలిదిండి మండలం కేద్రం, కలిదిండిలో మహా శివరాత్రి సందర్భంగా పార్వతీ సమేత పాతళ భోగేశ్వర స్వామిని దర్శించుకున్న గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటి చైర్మన్, కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా కామినేని శ్రీనివాస్, మాజీ కృష్ణా జిల్లా గ్రంథాలయ చైర్మన్ రొండి కృష్ణా యాదవ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టిడిపి నాయకులు బూరుబోయిన శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం యాదవ వనసమరాధన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ఉత్తమ ఉపాధ్యాయులు, విద్యార్థుల అభినందన సభలో పాల్గొన్న ఎం.పీ.





**కశింకోట, పెన్ సత్తా, ఫిబ్రవరి 15:** ద్వారపురెడ్డి నూకరాజు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయులు, ఉత్తమ విద్యార్థుల అభినందన సభకు రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, పార్లమెంటు సభ్యులు సి.ఎం రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో ద్వారపు రెడ్డి నూకరాజు చిత్రపటానికి నివాళు లర్పించి ఆయన సమాజానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ప్రతి ఏడాది నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ద్వారపూడి రెడ్డి పరమేశ్వర రావు ని ప్రత్యేకంగా అభినందించారు. తమ తండ్రి సంవత్సరీకాన్ని పురస్కరించు కొని ప్రతి ఏటా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని పేర్కొంటూ పరమేశ్వరరావు ని సత్కరించారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన ఉత్తమ ఉపాధ్యాయులు, విద్యార్థులను ఈ సందర్భంగా సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేశారు. విద్యా రంగంలో ప్రతిభను ప్రోత్సహించడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని ఎంపీ తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బోగలింగేశ్వర స్వామి ని దర్శించుకున్న కొణతాల







**అనకాపల్లి, పెన్ సత్తా, ఫిబ్రవరి 15:** మహా శివ రాత్రి పర్వదిన సందర్భంగా గవరపాలేం బోగలింగేశ్వర స్వామి ని మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు రామకృష్ణ ని పూర్ణకుంభంతో, మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి, వేద ఆశీర్వచనం చేశారు. కమిటీ సభ్యులు సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఎస్ఎఫ్ఎస్ సత్యనారాయణ, ధర్మకర్తలు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి వేడుకల్లో ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు.



నేత్రపర్వంగా వెల్వడం తిరునాళ్ళు-దేదీప్యమానంగా వెలిగిన ప్రభలు.



**మైలవరం, పెన్ సత్తా, ఫిబ్రవరి 15:** మైలవరం మండలం లోని వెల్వడంలో వేంచేసియున్న బాల కోటేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న తిరునాళ్ల మహోత్సవాల్లో మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు ఆదివారం రాత్రి పాల్గొన్నారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వెల్వడంలో తిరునాళ్ళు కన్నులపండువగా జరుగుతున్నాయి. శివనామస్మరణతో వెల్వడం గ్రామం మార్మోగింది. ఈ ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు, ఆయన సతీమణి శిరీష, కుటుంబ సభ్యులు బాల కోటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేకంగా పూజలు చేశారు. నేత్రపర్వంగా నిర్వహించిన ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ భోళా శంకరుని ఆశీస్సులతో సమస్త ప్రాణకోటి సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. వెల్వడంకు చెందిన ప్రముఖులు, ప్రవాస భారతీయులు, పరిసర గ్రామాల ప్రజలు, బంధుమిత్రులు, భక్తుల రాకతో గ్రామంలో కోలాహల వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రభల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా మారింది. దేదీప్యమానంగా వెలిగిపోతున్న ప్రభల ఊరేగింపును చూసేందుకు భక్తజనం పోటెత్తారు. వసంత వెంకట కృష్ణ ప్రసాదు తో పాటు సీనియర్ నాయకులు కోమటి సుధాకర రావు, మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగంలో చేరిన జేడీ లక్ష్మీనారాయణ.

- జేడి ఇక మేఘా గ్రూపు ఉద్యోగి!



**ఇంటర్నెట్ డెస్క్:** సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ మేఘా గ్రూపులో ఉద్యోగంలో చేరారు. ఈవీ ట్రాన్స్ అనే కంపెనీలో ఆపరేషన్స్ వైస్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు చేపట్టారు. రాజకీయాల్లో ఆశించిన సక్సెస్ దక్కకపోవడంతో, ఆయన తిరిగి తన వృత్తిపరమైన కెరీర్ పై దృష్టి సారించారు. రాజకీయాల్లో లేకపోయినా ఆయన స్వచ్ఛంద సంస్థ ద్వారా రైతులకు, యువతకు మేలు చేసే కార్యక్రమాలు చేపడుతున్నారు. అయితే ఇటీవల ఆయన కుటుంబం సైబర్ మోసానికి గురైంది. రెండున్నర కోట్ల వరకూ నష్టపోయింది. దీంతో ఆయనకు ఆర్థిక కష్టాలు కూడా చుట్టుముట్టినట్లుగా కనిపిస్తోంది. చివరికి ఆయన ఉద్యోగాన్ని ఎంచుకున్నారు. సీబీఐ జేడీగా ఉన్న సమయంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసు, గాలి జనార్ధన్ రెడ్డి ఓఎంసీ మైనింగ్ కేసులను అత్యంత పకడ్బందీగా డీల్ చేసి లక్ష్మీనారాయణ వార్తల్లో నిలిచారు. చివరికి లంచాలు తీసుకుంటున్న జడ్జిలను కూడా పట్టుకుని వ్యవస్థలో తన నిజాయితీని చాటుకున్నారు. అనంతరం మహారాష్ట్ర కేడర్‌కు వెళ్లిన ఆయన, పదవీకాలం ఉండగానే స్వచ్ఛంద పదవీ విరమణ చేసి 2019లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. జనసేన పార్టీ తరపున విశాఖపట్నం ఎంపీగా పోటీ చేసి ఓడిపోయిన తర్వాత, పవన్ కళ్యాణ్ సినిమాల్లోకి మళ్లీ వెళ్తున్నారనే సాకుతో ఆ పార్టీకి దూరమయ్యారు.

రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం కోసం ప్రయత్నించిన లక్ష్మీనారాయణ, క్షేత్రస్థాయిలో ప్రజల ఆదరణను ఓట్లుగా మలచు కోవడంలో విఫలమయ్యారు. 2024 ఎన్నికల ముందు ఆయన జై భారత్ నేషనల్ పార్టీ ని స్థాపించి, విశాఖపట్నం నార్త్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగారు. అయితే, ఈ ఎన్నికల్లో ఆయనకు ఘోర పరాభవం ఎదురైంది. కనీసం ఐదు వేల ఓట్లు కూడా సాధించలేక డిపాజిట్ కోల్పోయారు. చివరికి ఆయన వీటన్నింటినీ వదిలేసి మళ్లీ ఉద్యోగానికి వెళ్తున్నారు.

# రాజు బాగుంటే రాజ్యం బాగుంటది

- పెనుకొండ అభివృద్ధి పథంలో మరో ముందడుగు
- మంత్రి సవిత చేతుల మీదుగా సెంట్రల్ లైటింగ్ ప్రారంభం








**పెనుకొండ, పెన్ సత్తా, ఫిబ్రవరి 15:** పెనుకొండ నగర పంచాయతీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం భారీ ఎత్తున అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా నేడు రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత పెనుకొండలో రూ.1 కోటి 40 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభించారు. వైజంక్షన్ నుంచి ఆర్టీసీ డిపో వరకు రోడ్డు మధ్యలో ఏర్పాటు చేసిన ఈ వెలుగులు పట్టణానికి కొత్త శోభను తీసుకువచ్చాయి. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందన్నారు. ముఖ్యంగా రాయలసీమలో అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. గతంలో రాయలసీమ నుంచి ముఖ్యమంత్రి ఉన్నప్పటికీ ప్రాంత అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వలేదన్నారు. అతి తక్కువ కాలంలో కృష్ణా జలాలను 720 కిలో మీటర్ల దూరం లోని కుప్పంకు తీసుకెళ్లిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేనన్నారు. పెనుకొండ పట్టణంలో గతంలో జరగని అభివృద్ధి పనులు చేపట్టామని మంత్రి పేర్కొన్నారు. శివ మెస్ నుంచి, రైల్వే స్టేషన్ వరకు సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణం. కోనాపురంలో బోరు, పైప్‌లైన్ల ఏర్పాటు ద్వారా తాగునీటి సరఫరా మెరుగుదల. రూ.61 లక్షలతో అన్నా క్యాంటీన్ నిర్మాణం, ఓపెన్ జిమ్ ఏర్పాటు, కాలేజీ గ్రౌండ్ అభివృద్ధి ఇస్కాన్ సహకారంతో రూ.454 కోట్ల వ్యయంతో కొండ పై, కొండ కింద భారీ పర్యాటక అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. రూ.4 కోట్లతో నగర వనాల ఏర్పాటు. అమృత్ పథకం కింద రూ.100 కోట్లతో ఇంటింటికీ తాగునీరు అందించే పనులు చేపడుతున్నామని చెప్పారు. అలాగే రూ.20 కోట్లతో సీసీ రోడ్లకు ప్రతిపాదనలు పంపి, త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఆహుడా చైర్మన్ టి.సి. వరుణ్, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, మున్సిపాలిటీ అధికారులు, నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

RNI:APTEL/2023/87729
పెన్ సత్తా
PEN SATTA Telugu Daily


# ఎడిటోరియల్

## ప్రజారోగ్యంపై ఎందుకింత నిర్లక్ష్యం?

దేశంలో చుట్టుముడుతున్న ఆరోగ్య సంక్షోభం కేంద్ర పాలకుల నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతోంది. ఎందుకంటే, ఏ ప్రభుత్వానికైనా ప్రజల ఆరోగ్యమే మౌలిక బాధ్యత. కానీ, ఆ బాధ్యతనుంచి రోజురోజుకూ తప్పించుకుంటున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. తాజా కేంద్ర బడ్జెట్‌ను పరిశీలిస్తే, ఆరోగ్యం పేరుతో ప్రజల నుంచి భారీగా పన్నులు వసూలు చేస్తూనే, అదే స్థాయిలో ఆ రంగానికి నిధులు కేటాయిం చడంలో వెనుకంజ వేసింది. ముఖ్యంగా "హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ సెస్సు" పేరుతో వసూలు చేస్తున్న మొత్తం, ప్రజారోగ్య వ్యవస్థ బలోపేతానికి తగిన విధంగా వినియోగించబడటం లేదన్న విమర్శలకు తాజా గణాంకాలే నిదర్శనం. ప్రస్తుతం ఆదాయపన్ను, కార్పొరేట్ పన్నులపై నాలుగు శాతం హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ సెస్సును కేంద్ర ప్రభుత్వం వసూలు చేస్తోంది. 2023- 24లో ఈ సెస్సు ద్వారా సుమారు ఒక లక్షా పద్దెనిమిది వేల కోట్ల రూపాయలు వసూలయ్యాయి. 2024-25లో ఇది లక్షా ఇరవై ఐదు వేల కోట్ల రూపాయలకు పైగా పెరిగింది. 2026 బడ్జెట్ అంచనాల ప్రకారం ఈ ఆదాయం లక్షా ముప్పై వేల కోట్ల రూపాయలను దాటే అవకాశం ఉంది. అంటే ప్రజలు ప్రతి సంవత్సరం లక్ష కోట్లకు పైగా మొత్తాన్ని ప్రత్యేకంగా "ఆరోగ్యం" పేరుతో చెల్లిస్తున్నారు. అయితే ఇదే బడ్జెట్‌లో కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖకు కేటాయించిన మొత్తం సుమారు తొంభై రెండు వేల కోట్ల రూపాయలకే పరిమితమైంది. ఆరోగ్యసెస్సు ద్వారా వసూలు చేస్తున్న మొత్తంతో పోలిస్తే ముప్పై నుంచి నలభై వేల కోట్ల రూపాయలు తక్కువగా ఆరోగ్య రంగానికి నేరుగా కేటాయిస్తున్నారు. ఇది కేవలం లెక్కల తేడా కాదు, ఆరోగ్యం ప్రభుత్వ ప్రాధాన్యాల్లో ఎంత వెనుకబడి ఉందో చెప్పే స్పష్టమైన సూచిక. కేంద్రం, రాష్ట్రాలు కలిపి ప్రభుత్వ ఆరోగ్య వ్యయం దేశ జీడీపీలో ఇంకా రెండు శాతంలోపే ఉంది. జాతీయ ఆరోగ్య విధానం-2017 ప్రకారం 2025 నాటికి ఈ వ్యయాన్ని జీడీపీలో రెండున్నర శాతానికి పెంచాలని ప్రభుత్వం ప్రకటించింది. కానీ, తాజా బడ్జెట్ తర్వాత కూడా ఆ లక్ష్యం నెరవేరలేదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన ఐదు శాతం లక్ష్యంతో పోలిస్తే భారత్ చాలా వెనుకబడి ఉంది. ప్రభుత్వ ఆరోగ్య వ్యయం తక్కువగా ఉండటంతో దాని ప్రభావం నేరుగా ప్రజలపై పడుతోంది. ప్రస్తుతం దేశంలో మొత్తం ఆరోగ్య ఖర్చుల్లో వ్యక్తిగత జేబు ఖర్చు సుమారు నలభై ఏడు శాతం వరకు ఉంది. అధికారిక ఆరోగ్య ఖాతాల ప్రకారం ప్రతి సంవత్సరం ఆరు నుంచి ఏడు కోట్ల మంది వైద్య ఖర్చుల కారణంగా పేదరికంలోకి జారిపోతున్నారు.

ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థలో కీలకమైన భాగమైన ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, టీచింగ్ హాస్పిటల్ల పరిస్థితి కూడా ఆందోళన కలిగించేదే. కొత్త మెడికల్ కాలేజీలు ప్రారంభమవుతున్నప్పటికీ, వాటికి తగిన నిధులు, అధ్యాపకులు, పరికరాలు సమకూరడం లేదు. అనేక కాలేజీల్లో బోధనా సిబ్బంది కొరత, ల్యాబ్‌లు, లైబ్రరీలు, హాస్టళ్ల లోపం స్పష్టంగా కనిపిస్తోంది. టీచింగ్ హాస్పిటళ్లలో పడకలు, ఐసీయూ సదుపాయాలు, ఆధునిక పరికరాల కొరత వల్ల రోగుల సంరక్షణతో పాటు వైద్య విద్య నాణ్యత కూడా దెబ్బతింటోంది. మెడికల్ కాలేజీలకు అనుబంధంగా ఉన్న ప్రభుత్వ ఆస్పత్రులపై రోగుల భారం రోజురోజుకీ పెరుగుతోంది. కానీ, ఆ భారం మోయడానికి అవసరమైన బడ్జెట్, మానవ వనరులు అందుబాటులో లేవు. ఫలితంగా విద్యార్థులు సరైన క్లినికల్ అనుభవం పొందలేకపోతున్నారు, అధ్యాపకులు బోధనకంటే సేవల భారంతో అలసిపోతున్నారు. ఇది భవిష్యత్తు వైద్యుల తయారీపైనే ప్రభావం చూపుతోంది. ఇంత జరుగుతున్నా, హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ సెస్సు ద్వారా వచ్చిన నిధులు చట్టపరంగా ప్రత్యేక ఆరోగ్యనిధిగా కేటాయించబడటం లేదు. ఈ మొత్తం కేంద్ర సమగ్రనిధిలో కలిసిపోతుంది. అంటే ఆరోగ్య పేరుతో వసూలు చేసిన డబ్బులో ఎంత భాగం నిజంగా ప్రభుత్వ ఆస్పత్రులు, మెడికల్ కాలేజీలు, ప్రజారోగ్య కార్యక్రమాలకు ఖర్చయిందో ప్రజలకు స్పష్టమైన సమాచారం లేదు. ఈ పారదర్శకత లోపమే అసలు సమస్య. దేశంలో నాన్-కమ్యూనికబుల్ వ్యాధులు మొత్తం మరణాల్లో అరవై శాతం కంటే ఎక్కువకు కారణమవుతున్నాయి. మానసిక ఆరోగ్య సమస్యలు, వృద్ధుల ఆరోగ్య అవసరాలు వేగంగా పెరుగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రజారోగ్య వ్యవస్థను, ప్రభుత్వ మెడికల్ కాలేజీలను బలోపేతం చేయడం తప్పనిసరి. కానీ, తాజా బడ్జెట్‌లో ఆ దిశగా అవసరమైన పెట్టుబడి కనిపించడం లేదు. ప్రజల నుంచి ఆరోగ్యం పేరుతో ఏడాదికి లక్షల కోట్ల రూపాయలు వసూలు చేస్తూనే, అదే ఆరోగ్య రంగానికి తగిన నిధులు కేటాయించకపోవడం పాలనా వైఫల్యమే తప్ప వేరేకాదు. హెల్త్ సెస్సు పెరుగుతున్నప్పుడు ఆరోగ్య వ్యయమూ అదే స్థాయిలో పెరగాలి. కానీ, ప్రభుత్వ ప్రాధాన్యాల్లో ఆరోగ్యం వెనుకబడినట్టే కనిపిస్తోంది. ఆరోగ్య బాధ్యతను ప్రభుత్వం మోయాల్సిన చోట, అది నెమ్మదిగా ప్రజల జేబుల పైకి మళ్లుతున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది. హెల్త్ సెస్సును ప్రత్యేక ఆరోగ్య నిధిగా మార్చి, ప్రతి రూపాయి ఎలా ఖర్చవుతుందో ప్రజలకు చెప్పే పారదర్శక వ్యవస్థ కావాలి. అది లేకపోతే, ఈ సెస్సు ప్రజల ఆరోగ్యానికి కాదు, బడ్జెట్ లెక్కలకే పరిమితమయ్యే ప్రమాదం ఉంది. ప్రజల ప్రాణాల మీద వసూలు చేసే పన్నుకు ఇది తగిన న్యాయం కాదు.

# రోజూ వాడే ఉప్పు గురించి ఎవరికీ తెలియని నిజం..!




స్వచ్ఛమైన ఉప్పుకు గడువు తేదీ ఉండదు, కానీ ప్యాకెట్లపై కనిపించే తేదీ అయోడిన్, యాంటీ-కేకింగ్ ఏజెంట్ల ప్రభావం తగ్గడాన్ని సూచిస్తుంది. తేమ, గాలి తగలడం వల్ల అయోడిన్ పోషక విలువ క్షీణిస్తుంది, ఉప్పు ముద్దలుగా మారుతుంది. గడువు ముగిసినా, సరిగ్గా నిల్వ చేస్తే ఉప్పు సురక్షితమే; దాని పోషక విలువ మాత్రమే తగ్గుతుంది. గాలి చొరబడని కంటైనర్లలో నిల్వ చేయడం ఉత్తమం. వంటగదిలో అతి ముఖ్యమైన పదార్థం ఏది అంటే.. అందరూ ఠక్కున చెప్పే సమాధానం ఉప్పు అని. ఎందుకంటే? ఉప్పు లేకుండా ఏ వంటకం రుచికరంగా ఉండదు. కూర ఎంత మంచిదైనా చిటికెడు ఉప్పు లేకపోతే, ఆహారం తినకూడనిదిగా ఉంటుంది. అందుకే ఉప్పు లేని కూర వృథా అనే సామెత ఉంది. రుచిలో మాత్రమే కాకుండా ఆహారాన్ని ఎక్కువ కాలం నిల్వ ఉంచడంలో కూడా ఉప్పు ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అయితే, మనం ప్రతిరోజూ ఉపయోగించే ఈ ఉప్పుకు గడువు తేదీ ఉంటుందా..? అనే సందేహం చాలా మందికి ఉంటుంది. మార్కెట్‌లో లభించే ఉప్పు ప్యాకెట్లపై గడువు తేదీని చూసి చాలా మంది అయోమయానికి గురవుతారు. నిజానికి స్వచ్ఛమైన ఉప్పు అంటే సోడియం క్లోరైడ్. ఇది ప్రకృతిలో త్వరగా చెడిపోదు. ఉప్పు తేమను ఆకర్షిస్తుంది. ఇది బ్యాక్టీరియా, సూక్ష్మజీవుల పెరుగుదలను తగ్గిస్తుంది. అయితే, మనం ఉపయోగించే టేబుల్ సాల్ట్ కేవలం ఉప్పు మాత్రమే కాదు. దానిలో అయోడిన్ కూడా కలుపుతారు. శరీరానికి అవసరమైన అయోడిన్‌ను అందించడానికి ఈ పద్ధతిని అవలంబిస్తారు. కాలక్రమేణా గాలి, వెలుతురు తగిలితే, అయోడిన్ కంటెంట్ తగ్గుతుంది. అందుకే తయారీదారులు ప్యాకెట్‌పై గడువు తేదీని సూచిస్తారు. దీని అర్థం ఉప్పు చెడిపోతుందని కాదు, కానీ, దాని పోషక విలువ తగ్గుముఖం పడుతుందని మాత్రమే సూచిస్తుంది. మరో కారణం కూడా ఉంది. ఉప్పు గాలి నుండి తేమను త్వరగా ఆకర్షిస్తుంది. దీనివల్ల అది గట్టిపడి రాతి ముక్కలుగా మారుతుంది. ఈ సమస్యను నివారించడానికి, యాంటీ-కేకింగ్ ఏజెంట్లు అనే పదార్థాలు కలిపి తయారు చేస్తారు. కొంతకాలం తర్వాత ఇవి వాటి ప్రభావాన్ని కోల్పోతాయి. అప్పుడు ఉప్పు ముద్దలుగా మారుతుంది. ఇది కేవలం నాణ్యత, వాడుకలో సౌలభ్యం విషయం మాత్రమే. కాబట్టి, గడువు ముగిసిన ఉప్పు దొరికితే, దానిని వెంటనే పారవేయాల్సిన అవసరం లేదు. అది పొడిగా, వాసన లేనిదిగా, కలుషితం కాకపోతే దానిని ఉపయోగించవచ్చు. అయితే, అయోడిన్ కంటెంట్ తక్కువగా ఉండవచ్చు. అందుకే గాలి చొరబడని కంటైనర్‌లో, తేమ లేని ప్రదేశంలో ఉప్పును నిల్వ చేయడం సరైన పద్ధతి. సరిగ్గా నిల్వ చేస్తే, ఉప్పును చాలా కాలం పాటు సురక్షితంగా ఉపయోగించవచ్చు.

# రోజుకు ఒకటి రెండు తింటే గుండెపోటుకు చెక్.!



ఇందులో పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వులు, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, అలాగే వివిధ రకాల యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. అయితే చాలా గింజలు సంతృప్త కొవ్వులను కలిగి ఉంటాయి. అందుకే వాల్‌నట్స్‌ను ఆరోగ్యకరమైనవిగా పరిగణిస్తారు. వాల్‌నట్స్ తినడం వల్ల చాలా అద్భుతమైన ప్రయోజనాలు ఉన్నాయి.. వాల్‌నట్స్ అన్ని డ్రై ఫ్రూట్స్‌లో అత్యంత శక్తివంతమైనవిగా చెబుతుంటారు. వాల్‌నట్స్‌ను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండెపోటు, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించవచ్చని అనేక అధ్యయనాలు చూపిస్తున్నాయి. అందువల్ల శరీరాన్ని ఆరోగ్యంగా, బలంగా ఉంచడానికి డ్రై ఫ్రూట్స్‌ను ఆహారంలో చేర్చుకోవాలంటున్నారు వైద్య నిపుణులు. వాల్‌నట్స్ ఆరోగ్యంపై ప్రభావం చాలా శక్తివంతమైనది. ప్రతి డ్రై ఫ్రూట్ దాని ప్రయోజనాలను కలిగి ఉన్నప్పటికీ, వాల్‌నట్స్ వాటిలో అత్యంత శక్తివంతమైనవి. అలాగే ఆరోగ్యకరమైనవి. వాల్‌నట్స్‌లో పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వులు, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, అలాగే వివిధ రకాల యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. అయితే చాలా గింజలు సంతృప్త కొవ్వులను కలిగి ఉంటాయి. అందుకే వాల్‌నట్స్‌ను ఆరోగ్యకరమైనవిగా పరిగణిస్తారు. వాల్‌నట్స్ తినడం వల్ల చాలా అద్భుతమైన ప్రయోజనాలు ఉన్నాయి. మెదడు: వాల్‌నట్స్‌లో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మెదడు కణాల పెరుగుదలకు, న్యూరాన్‌ల మధ్య మెరుగైన జరిగే ప్రక్రియకు సహాయపడతాయి. వాల్‌నట్స్‌ను క్రమం తప్పకుండా తినడం వల్ల జ్ఞాపకశక్తితో పాటు ఆలోచన మెరుగుపడుతుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది: ఒత్తిడితో బాధపడేవారికి వాల్‌నట్స్ తినడం చాలా ప్రయోజనకరం. వాల్‌నట్స్‌లో ట్రిప్టోఫాన్ అనే రసాయనం ఉంటుంది. ఇది స్థిరమైన మానసిక స్థితిని కాపాడుకోవడానికి సహాయపడే సెరోటోనిన్ అనే హార్మోన్‌ను పెంచే అమైనో ఆమ్లం. దీని ప్రకారం.. ప్రతిరోజూ వాల్‌నట్స్ తినడం వల్ల ఒత్తిడి, ఆందోళన, నిద్ర సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. గుండెకు మంచిది: వాల్‌నట్స్ తినడం గుండె ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. వాల్‌నట్స్‌లో పాలీఫెనాల్స్, ఫైబర్ ఉంటాయి. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో, రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. వాల్‌నట్‌లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండె జబ్బులు, స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గించవచ్చు. బరువు తగ్గడం: బరువు తగ్గాలనుకునే వారికి వాల్‌నట్స్ తినడం కూడా ప్రయోజనకరం. వాల్‌నట్స్‌లో ఫైబర్, ప్రోటీన్ పుష్కలంగా ఉంటాయి. ఇది మీ కడుపు ఎక్కువసేపు నిండిన అనుభూతిని ఉంచడం ద్వారా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో తినడం: వాల్‌నట్‌లను ముందు రోజు రాత్రి నీటిలో నానబెట్టి, మరుసటి రోజు ఉదయం తినడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. అలాగే ఖాళీ కడుపుతో వాటిని తినడం వల్ల వాల్‌నట్‌లోని పోషకాలు మీ శరీరంలోకి బాగా చేరుతాయి. వివిధ రకాల డ్రై ఫ్రూట్స్‌లో వాల్‌నట్‌లను తినడం ఆరోగ్యానికి మంచిది. అయితే, ఎక్కువగా తినడం వల్ల శరీరంలో సమస్యలు వస్తాయి. మీరు ప్రతిరోజూ ఒకటి లేదా రెండు వాల్‌నట్‌లను తినవచ్చు.

# షుగర్ ఉన్నవారు సపోటా తింటే..?



డయాబెటిస్ అనేది రోగులు తమ ఆహారం పట్ల చాలా శ్రద్ధ వహించాల్సిన వ్యాధి. ఇంకా, వారు ఆరోగ్యకరమైన జీవనశైలిని కూడా నిర్వహించాలి. డయాబెటిస్‌కు చికిత్స లేదు, కానీ దానిని జీవితాంతం నియంత్రణలో ఉంచుకోవాలి. మీరు కూడా డయాబెటిస్‌తో బాధపడుతున్నారా..? అయితే, మీరు మీ ఆహారంలో పండ్లను చేర్చుకునేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే కొన్ని రకాల పండ్లు మీ ఆరోగ్యాన్ని మరింత ప్రమాదంలోకి పడేలా చేస్తాయి. సపోటా.. మృదువైన గోధుమ రంగు పూతతో గుండ్రని పండు. ఇది తీపి రుచిని కలిగి ఉంటుంది. ఔషధ గుణాలకు నిలయమైన సపోటా రుచికి ఆహ్లాదకరంగా ఉండటమే కాకుండా లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగి ఉందని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. ఆయుర్వేద నిపుణులు, పోషకాహార నిపుణులు సపోటాను పోషకాలతో సమృద్ధిగా అభివర్ణిస్తారు. ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ సైన్స్ అండ్ రీసెర్చ్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం, విటమిన్లు ం, ః, అ, ఇ, కాల్షియం, ఫైబర్, మెగ్నీషియం, మాంగనీస్, పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్‌తో సహా దాని పోషకాలు ఎముక, ఊపిరితిత్తుల సమస్యలను తగ్గించడంలో, జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడంలో సహాయపడతాయి. అంతేకాకుండా, ఇది కంటి చూపును నిర్వహించడంలో కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. చక్కెర వ్యాధితో బాధపడుతున్న వారు సపోటాను మితంగా తీసుకోవచ్చునని నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెరను నెమ్మదిగా గ్రహించడంలో సహాయపడుతుంది. అయితే ఇందులో సహజ చక్కెరలు కూడా ఉంటాయి కాబట్టి, ఎంత తినాలనే దానిపై శ్రద్ధ వహించడం ముఖ్యం. సపోటాలో ఉండే ఫైబర్ జీర్ణక్రియ సాఫీగా సాగడానికి సహాయపడుతుంది, మలబద్ధకాన్ని నివారిస్తుంది. సపోటాలో ఫ్రక్టోజ్, సుక్రోజ్ వంటి సహజ చక్కెరలు ఉంటాయి. ఇవి త్వరగా శక్తిని అందిస్తాయి.

# ఉదయాన్నే ఏది తింటే ఆరోగ్యానికి మంచిది..?

మన జీవితంలో శారీరక దృఢత్వానికి పండ్లు ఎంతో కీలకం. ము ఖ్యంగా రాత్రంతా ఖాళీగా ఉన్న కడుపులోకి ఉదయం పూట పండ్లు తీసుకుంటే, అవి ఇచ్చే శక్తి అద్భుతంగా ఉంటుంది. అయితే అల్పా హారంలో జామపండు తింటే మంచిదా లేక అరటిపండు తింటే మేలా అనే సందేహం చాలా మందిలో ఉంటుంది. జామపండును పోషకాల పవర్‌హౌస్ అని అంటారు. ఇందులో ఉండే విటమిన్ సి పరిమాణం నారింజ పండు కంటే దాదాపు నాలుగు రెట్లు ఎక్కువగా ఉంటుంది. కేవలం 100 గ్రాముల జామలో 228 మి.గ్రా విటమిన్ సి లభిస్తుంది. ఇది మన రోగనిరోధక శక్తిని పెంచడమే కాకుండా ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తుంది. తక్కువ కేలరీలు, అధిక పీచు పదార్థం ఉండటం వల్ల, బరువు తగ్గాలనుకునే వారికి, మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలతో బాధపడేవారికి ఇది ఒక అద్భుతమైన ఎంపిక. దీనిలోని తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. అరటిపండు తక్షణ శక్తిని ఇచ్చే ఎనర్జీ బాంబ్ లాంటిది. ఉదయాన్నే వ్యాయామం లేదా జిమ్ చేసేవారికి ఇది దివ్యౌషధం.

అరటిపండులో ఉండే సహజ చక్కెరలు, కార్బోహైడ్రేట్లు శరీరానికి వేగంగా శక్తిని అందిస్తాయి. ఇందులో పుష్కలంగా ఉండే పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అంతేకాదు ఇందులోని విటమిన్ బి6 మెదడు పనితీరును మెరుగుపరుస్తూ.. రోజంతా మన మూడ్‌ని ఉత్సాహంగా ఉంచడానికి దోహదపడుతుంది. ఏది బెస్ట్..?: మరి ఈ రెండింటిలో ఏది ఎంచుకోవాలి అంటే అది పూర్తిగా మీ ఆరోగ్య లక్ష్యాలపై ఆధారపడి ఉంటుంది. ఒకవేళ మీరు షుగర్ లేదా బరువు తగ్గడం వంటి అంశాలపై దృష్టి పెట్టినట్లయితే జామపండు ఉత్తమమైనది. అలా కాకుండా రోజంతా శారీరక శ్రమ చేసేవారు లేదా తక్షణమే అలసట నుండి ఉపశమనం పొందాలనుకునే వారు అరటిపండును ఎంచుకోవడం మంచిది.

వాస్తవానికి శరీరానికి అన్ని రకాల పోషకాలు అందాలంటే ఒకరోజు జామ, మరొకరోజు అరటిపండు మార్చి మార్చి తీసుకోవడం సరైన పద్ధతి. జాగ్రత్తలు: ఉదయం ఖాళీ కడుపుతో పండ్లు తీసుకునేటప్పుడు అవి మరీ పుల్లగా లేకుండా చూసుకోవాలి. అలాగే డయాబెటిస్ ఉన్నవారు అరటిపండు తీసుకునేటప్పుడు పోషకాహార నిపుణుల సలహా తీసుకోవడం మంచిది. మీ జీవనశైలికి తగ్గట్టుగా సరైన పండును ఎంచుకుని మీ రోజును ఆరోగ్యంగా ప్రారంభించండి.

PEN SATTA
Telugu Daily

పెన్ సత్తా

సోమవారం 16 ఫిబ్రవరి 2026

# శివమెత్తిన భారత్





## పాకిస్థాన్ చిత్తు చిత్తు
## సూపర్‌-8లో టీమ్‌ఇండియా
## చెలరేగిన ఇషాన్
## విజృంభించిన బౌలర్లు

భారత్ ఐ పాకిస్థాన్ మ్యాచ్.. ఎంతో హైప్.. ఎంతో ఉత్కంఠ. క్రికెట్ ప్రపంచం దృష్టంతా అటే. ఎప్పుడు ప్రపంచకప్ జరిగినా ఇదే కథ. ఈసారి కూడా అంతే. కథకు అదే క్లైమాక్స్.. పాకిస్థాన్‌కు అదే వేదన. ఎప్పటిలాగే తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించిన టీమ్‌ఇండియా.. చిరకాల ప్రత్యర్థిని చిత్తు చిత్తుగా ఓడించింది. మాటకు కట్టుబడి 'మ్యాచ్‌ను బహిష్కరించినా బాగుండు' అనుకుని ఉంటుంది పాకిస్థాన్. ఆడమని, ఆడతామని.. ఎంతో రచ్చ చేసిన ఆ దేశానికి ఇది ఘోర అవమానమే. ఇటు ఇషాన్ కిషన్.. అటు బౌలర్లు రెచ్చిపోయిన వేళ.. కనీస ప్రతిఘటన లేకుండా పాక్ దాసోహమంది. ఇషాన్ భారత్ హీరో. పిచ్ బ్యాటింగ్‌కు అంత తేలికగా లేకున్నా, తన సహజశైలిలోనే విరుచుకుపడ్డ ఈ ఓపెనర్ ఓ మెరుపు ఇన్నింగ్స్‌తో.. పాక్ స్పిన్ వ్యూహాన్ని ఛేదించాడు. అతడి శ్రమను బౌలర్లు వృథా పోనివ్వలేదు. పేస్‌తో, స్పిన్‌తో పాక్ లైనప్‌ను మడత పెట్టేశారు. ఛేదనలో చాలా ముందే ఆ జట్టు పనైపోయింది. హ్యాట్రిక్ విజయాలు సాధించిన టీమ్‌ఇండియా.. టీ20 ప్రపంచకప్ సూపర్ 8కు దూసుకెళ్లింది.

**కొలంబో**

టీ20 ప్రపంచకప్‌లో టీమ్‌ఇండియా వరుసగా మూడో విజయాన్నందుకుంది. ఆదివారం ఏకపక్షంగా సాగిన గ్రూప్‌-ఎ పోరులో భారత్ 61 పరుగుల తేడాతో పాకిస్థాన్‌ను మట్టికరిపించింది. 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' ఇషాన్ కిషన్ (77; 40



బంతుల్లో 10ఐ4, 3ఐ6) ధనాధన్ ఇన్నింగ్స్‌తో భారత్ మొదట 7 వికెట్ల నష్టానికి 175 పరుగులు చేసింది. సయిమ్ అయూబ్ (3/25), తారిఖ్ (1/24) కట్టుదిట్టంగా బౌలింగ్ చేశారు. ఛేదనలో పాకిస్థాన్ తేలిపోయింది. బుమ్రా (2/17), హార్దిక్ (2/16), అక్షర్ (2/29), వరుణ్ (2/17) ధాటికి 18 ఓవర్లలో 114 పరుగులకే కుప్పకూలింది. ఉస్మాన్ ఖాన్ (44; 34 బంతుల్లో 6ఐ4, 1ఐ6) టాప్ స్కోరర్.

చెతులెత్తేసిన పాక్: లక్ష్యం చిన్నదేమీ కాకపోయినా.. అసాధ్యమైంది కూడా కాదు. కానీ పాక్ ఏ దశలోనూ పోటీలో లేదు. ఛేదన మొదలైన పది నిమిషాల్లోనే ఆ జట్టు ఎదురీదాల్సిన పరిస్థితుల్లో నిలిచింది. పాక్ స్పిన్నర్ల హవా సాగిన పిచ్‌పై.. ఆ జట్టు టాప్ ఆర్డర్ వెన్ను విరిచారు భారత పేసర్లు. హార్దిక్ తొలి ఓవర్లోనే ఫర్హాన్‌ను ఔట్ చేస్తే.. బుమ్రా రెండో ఓవర్లో సయిమ్, సల్మాన్ ఆఘాలను వెనక్కి పంపాడు. 13/3తో పాక్ కష్టాల్లో కూరుకుపోయింది. ఆ తర్వాత స్పిన్నర్ల మాయ మొదలైంది. అయిదో ఓవర్లో బాబర్ అజామ్ (5)ను అక్షర్ ఔట్ చేయడంతో పాక్ 34/4కు పరిమితమైంది. ఆ దశలో ఉస్మాన్ ఖాన్, షాదాబ్ (14) నిలబడి, పరిస్థితిని కాస్త చక్కదిద్దారు. ఉస్మాన్ ధాటిగా బ్యాటింగ్ చేశాడు. 10 ఓవర్లకు పాక్ స్కోరు 71/4. కానీ అక్షర్ బౌలింగ్‌లో ఉస్మాన్‌ను ఇషాన్ స్టంపౌట్ చేయడంతో పాక్ పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది. తర్వాతి ఓవర్లోనే నవాజ్‌ను కుల్‌దీప్, ఆ తర్వాత షాదాబ్‌ను తిలక్ వర్మ ఔట్ చేయడంతో 78/7తో పాక్ ఓటమి ఖాయమైపోయింది. మిగతా ఆట లాంఛనమే.

ఒత్తిడి తెచ్చినా..: పరీక్షిస్తున్న పరిస్థితుల్లో అంతకుముందు టీమ్‌ఇండియా మెరుగైన లక్ష్యాన్ని నిర్దేశించింది. బంతి బాగా తిరుగుతున్న పిచ్‌పై పాక్ స్పిన్నర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేశారు. భారత బ్యాటర్లపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేశారు. అయినా టీమ్‌ఇండియా అంత స్కోరు చేయడానికి ప్రధాన కారణం ఇషాన్ ఇన్నింగ్స్. స్ట్రోక్‌ప్లేకు కష్టంగా ఉన్న పరిస్థితిల్లోనూ అతడు చెలరేగిపోయాడు. దూకుడు లోపించినప్పటికీ పరిస్థితుల దృష్ట్యా చూస్తే తిలక్ వర్మ (25; 24 బంతుల్లో 2ఐ4, 1ఐ6), కెప్టెన్ సూర్యకుమార్ (32; 29 బంతుల్లో 3ఐ4)ల ఇన్నింగ్స్ కూడా విలువైనవే. ఆఖర్లో దూబె (27; 17 బంతుల్లో 3ఐ4, 1ఐ6) బ్యాట్ ఝుళిపించాడు. మంచి టర్న్ లభిస్తుండడంతో పాక్.. రికార్డు స్థాయిలో ఆరుగురు స్పిన్నర్లను ఉపయోగించింది. టీ20 ప్రపంచకప్‌లో ఇంతకుముందు ఏ జట్టూ ఆరుగురు స్పిన్నర్లతో బౌలింగ్ చేయించలేదు.

**ఇషాన్ ధనాధన్:** మందకొడి పిచ్‌పై టీమ్‌ఇండియా టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగింది. స్పిన్‌తో బౌలింగ్ దాడిని ఆరంభించిన పాకిస్థాన్ సత్ఫలితాన్ని రాబట్టింది. అస్థిర ప్రదర్శనను కొనసాగిస్తూ.. ఓపెనర్ అభిషేక్ ఖాతా అయినా తెరవకుండానే నిష్క్రమించాడు. సల్మాన్ ఆఘా అతణ్ని ఔట్ చేశాడు. అభిషేక్ స్థానంలో వచ్చిన తిలక్‌ను బ్యాట్ ఝుళిపించకుండా పాక్ బౌలర్లు అడ్డుకోగలిగారు. కానీ సూపర్ ఫామ్‌లో ఉన్న ఓపెనర్ ఇషాన్ కిషన్‌ను ఆపలేకపోయారు. పరిస్థితులకు సంబంధం లేకుండా అతడు బ్యాట్ ఝుళిపించాడు. బంతి బాగా టర్నవుతున్నా అతడు తనవైన షాట్లు ఆడడానికి వెనుకాడలేదు. షహీన్ అఫ్రిది బౌలింగ్‌లో సిక్స్, ఫోర్ కొట్టిన అతడు.. ఆఘా ఓవర్లో ఫోర్, సయిమ్ ఓవర్లో ఫోర్, అబ్రార్ ఓవర్లో 6, 4తో విరుచుకుపడ్డాడు. అబ్రార్ మరో ఓవర్లో వరుసగా రెండు బంతులను బౌండరీ దాటించి అర్ధశతకం (27 బంతుల్లో) పూర్తి చేశాడు ఇషాన్. షాదాబ్‌నూ అతడు వదల్లేదు. అతడి బౌలింగ్‌లో వరుసగా 6, 4 దంచేశాడు. 8.3 ఓవర్లలో 88/2తో భారత్ తిరుగులేని స్థితిలో నిలిచింది. భారీ స్కోరు దిశగా పరుగులుపెట్టింది. కానీ సయిమ్ అయూబ్ బౌలింగ్‌లో ఓ భారీ షాట్ ఆడే ప్రయత్నంలో ఇషాన్ బౌల్డ్ కావడంతో ఇన్నింగ్స్ స్వరూపమే మారిపోయింది. ఆ తర్వాత పరుగులు అంత తేలికగా రాలేదు. పాక్ స్పిన్నర్లు.. బ్యాటర్లకు స్వేచ్ఛనివ్వలేదు. పరిస్థితులను అర్థం చేసుకున్న సూర్యకుమార్, తిలక్ ఎక్కువగా సింగిల్స్‌కే పరిమితమయ్యారు. తిలక్ ఎక్కువగా ఇబ్బందిపడకపోయినా.. సాధికారికంగా కూడా కనపడలేదు. అయినా 14 ఓవర్లలో 125/2తో భారత్ బాగానే కనిపించింది. కానీ జోరందుకోవాల్సిన దశలో ఆ జట్టుకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. సయిమ్.. వరుస బంతుల్లో తిలక్, హార్దిక్‌లను ఔట్ చేశాడు. సూర్య, దూబె విపరీతంగా బాదకపోయినా.. అయిదో వికెట్‌కు 33 పరుగులు జోడించడం ద్వారా జట్టు స్కోరు 170 దాటడంతో తమ వంతు పాత్ర పోషించారు. దూబె.. నవాజ్ బౌలింగ్‌లో ఫోర్, అబ్రార్ బౌలింగ్‌లో సిక్స్ బాదేశాడు. మిస్టరీ స్పిన్నర్ తారిఖ్ ఓవర్లోనూ ఓ ఫోర్ కొట్టాడు. అయితే ధాటిగా ఆడే ప్రయత్నంలో తారిఖ్ బౌలింగ్‌లో సూర్య ఔటయ్యాడు. షహీన్ అఫ్రిది వేసిన ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్లో ఫోర్, సిక్స్ బాదడం ద్వారా రింకు (11 నాటౌట్) భారత్‌కు విలువైన పరుగులు అందించాడు.

## ఫెస్టివ్ గ్రేస్: ప్రగ్యా యొక్క టైమ్‌లెస్ చార్మ్



# అసలైన మహిళామణిని తట్టి లేపుతోన్న తాప్సీ!



స్టార్ హీరోయిన్ ఓ సినిమాకు సైన్ చేసిందంటే కోట్ల రూపాయ లు ఖాతాలో జమ అవుతాయి. ఏ నటికి జయా పజయాలతో సంబంధం ఉండదు. సినిమాకు నష్టం వచ్చినా? లాభం వచ్చినా? భరించాల్సింది నిర్మాత మాత్రమే. అందులోనూ నేటి జనరేషన్ హీరోయిన్లలో నిర్మాత లాభాల గురించి ఆలోచించే హీరోయిన్లను వెళ్ల మీద లెక్కపెట్టవొచ్చు. సినిమా సక్సెస్ ని ..ఫెయిల్యూర్ ని బాధ్యతగా తీసుకునేది అతికొద్ది మందే. సినిమాలపై..పోషించే పాత్రల పై ఎంత ఫ్యాషన్ ఉన్నా? అప్పు డప్పుడు తమ అధీనంలో లేకుండానే కొన్ని తప్పిదాలు జరిగిపోతుంటాయి.కానీ ఇలాంటి చిన్నపాటి తప్పిదాలు గానీ, పారితోషికం ఆశించి గానీ, ఏ రోజు పనిచేయలేదంటోంది తాప్సీ. ఇండస్ట్రీలో ఎదురైన అనుభవాల నుంచి తాను తెలుసుకున్న విషయాలను అమ్మడు పంచుకుంది. పరాజయాలు , మనో వేదనలు ఎదురైన తర్వాతే ఏ దారిలో నడవాలో తెలుసుకున్నట్లు పేర్కొంది. మనసు పూర్తిగా ఏకీభవించిన చిత్రాల్లో ఉత్తమంగా రాణించగలనని .. అలాంటి కథలే ప్రేక్షకులకు బలంగా కనెక్ట్ అవుతాయని గ్రహించానంది. అప్పటి నుంచి తన అంతరాత్మ చెప్పినట్లే వింటున్నానంది. బ్యాంక్ బ్యాలెన్స్ పెంచుకోవాలంటే ఇప్పటికే చాలా సినిమాల్లో నటించి కోట్ల రూపాయలు వెనకేసేదాన్ని అంది. తనలోని నటనా సామర్థ్యం పెంచే పాత్రలపైనే దృష్టి పెట్టి పని చేస్తున్నానంది. ఎవరు నడవని కొత్త మార్గంలో నడ వాలనుకుంటున్నానంది. రిస్క్ ఉన్నా సరే తీసుకోవడానికి తానెప్పుడు సిద్ధంగానే ఉంటానంది. తనలో ఉన్న అస లైన స్త్రీకి నచ్చే చిత్రాల్లో మాత్రమే పని చేస్తానంది. జీవితం పట్ల తన దృక్పథం చాలా వరకూ ఓ మహిళా కోణం నుంచే ఉంటుందంది. ఇవన్నీ ఎన్నో వైఫల్యాల తర్వాత వచ్చిన అనుభవాలుగా పేర్కొంది. కెరీర్ ఆరంభంలో ఉన్న త స్థానానికి చేరుకోవా లంటే ఎంచుకున్న పాత్రలే ఆస్థానంలో కూర్చోబెడతాయని కొందరు చెప్పారంది.కానీ వాటిలో చాలా వరకూ తాను చేసిన ఏ పాత్రలు వర్కౌట్ అవ్వలేదంది. అందుకు కారణం తన జడ్జిమెంట్ కంటే ఇతరులు జడ్జిమెంట్ కి ప్రాధాన్యం ఇవ్వడం ఓ కారణమంది. అప్పటి నుంచి వేరే వాళ్ల మాటలు వినకుండా సొంతంగా నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలిపింది. అలా కథల ఎంపిక మొదలు పెట్టి నాటి నుంచి కెరీర్ లో మార్పు మొదలైందని తెలిపింది. అలాగే ట్రెండ్ గురించి ఎప్పుడూ పట్టించుకోనంది. ట్రెండ్ అన్నది కొన్ని నెలల పాటే కొనసాగు తుందని..ఆ తర్వాత మరో కొత్త ట్రెండ్ మొదలవుతుందంది. ఇలా ట్రెండ్ పట్టుకుని సినిమాలు చేయడం అన్నది దండగ అనేసింది తాప్సీ.

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com